


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 30 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 8 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఇండియా కూటమిలో చేరమన్నా

### రాజ్యసభ ఎంపీ కే కేశవరావు



• 2లో

# మెజారిటీ సీట్లు గెలవాలి

**ఏప్రిల్ 6న తుక్కుగూడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగసభ**
**ఈ సభలోనే కాంగ్రెస్ ఐదు న్యాయ్ గ్యారెంటీల ప్రకటన**
**కష్టపడి పనిచేసిన నేతలకు సముచిత స్థానం కల్పిస్తాం**
**పీసీసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,మార్చి 29 (అక్షరం న్యూస్):**
ప్రజల్లో మంచి స్పందన ఉంది.. లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలువాలని పీసీసీ అధినేత, సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల వ్యూహం, ఏప్రిల్ 6న తుక్కుగూడలో జరుగునున్న కాంగ్రెస్ జన జాతర సభ ఏర్పాట్లపై పార్టీ నేతలకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సభకు రాజీవ్‌గాంధీ ప్రాంగణంగా, జనజాతరగా నామకరణం చేశామని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇదే సభలో కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల జాతీయ మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని, ఇందులో ప్రకటించబోయే ఐదు న్యాయ్ గ్యారెంటీలపై విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ మ్యానిఫెస్టోలో తెలంగాణ పెండింగ్ హామీలనూ చేరుస్తామని ప్రకటించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే కొందరికి నామినేటెడ్ పదవులు ఇచ్చామని, పార్టీ అన్ని అనుబంధ సంఘాల చైర్మన్లకు పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, సలహాదారులు, నామినేటెడ్ పోస్టులు పొందిన నేతలను అభినందిస్తూ సమావేశం తీర్మానం చేసింది. మంత్రి శ్రీధర్‌బాబు

మిగతా 2లో..



# సెగలు కక్కుతున్న పగలు

**రాష్ట్రవ్యాప్తంగా ఠారెత్తిస్తున్న ఎండలు**
**సాధారణం కన్నా 3 డిగ్రీలు అధికం**
**40 డిగ్రీలు దాటిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు**
**వచ్చే 3 రోజులు వడగాలుల తీవ్రత**
**హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరిక**

**హైదరాబాద్,మార్చి 29 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటిపోయాయి. సాధారణంతో పోలిస్తే 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. రాబోయే 3 రోజులు వడగాలుల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ డాక్టర్ నాగరత్న హెచ్చరించారు. ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం కనిపిస్తున్నదని, వచ్చే రెండు నెలలు ఎండలు మరింత తీవ్రం కావచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలో ఉష్ణోగ్రతలు ఎకువగా నమోదవుతున్నట్టు వాతావరణ శాఖ వెల్లడించారు. ఏప్రిల్, మే నెలల ఉష్ణోగ్రతల అంచనాలను ఏప్రిల్ 1న విడుదల చేస్తామని తెలిపారు.



# కాంగ్రెస్‌తో టచ్‌లో 30 మంది

**ఎమ్మెల్యేగా రాజీనామా చేయకపోతే దానంకు ఎంపీ టికెట్ కష్టమే**
**సీఎంకూ మంత్రులకు తేడా ఉండదు.. కాంగ్రెస్‌లో ఎవరి పెత్తనం నడవదు**
**మా బ్రదర్స్ మధ్య విభేదాల్లేవు.. చిట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్,మార్చి 29 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్‌కు చెందిన 30 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. వారు ఏ క్షణమైనా తమ పార్టీలో చేరతారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. తమ పార్టీలో సీఎం అయినా, మంత్రులైనా ఒక్కటేనని, ఎవరిపైనా మరొకరి పెత్తనం ఉండదని వ్యాఖ్యానించారు.
తన తమ్ముడు, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డితో విభేదాలు లేవని, చిన్నచిన్న గొడవలు ఉంటాయని చెప్పారు. తమ పెద్దన్న కొడుకు ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసిన విషయం తెలియగానే వద్దని చెప్పానని తెలిపారు. దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఎంపీగా పోటీ చేయడం కష్టమని అధిష్ఠానం చెప్తున్నదని వెల్లడించారు. తాను తన మంత్రిత్వశాఖను, నియోజకవర్గ పనులనే చూసుకుంటున్నానని, ఇతర వ్యవహారాలను పెద్దగా పట్టించుకోవడం లేదని చెప్పారు. లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందని చెప్పారు.



# రికార్డుస్థాయిలో విద్యుత్తు వినియోగం



**మండే ఎండలతో పెరుగుతున్న డిమాండ్**
**మే నెల రికార్డులు మార్చిలోనే బద్దలు**
**హైదరాబాద్‌లోనూ అత్యధిక వాడకం**

**హైదరాబాద్,మార్చి 29 (అక్షరం న్యూస్):**
మండేఎండలతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు వినియోగం రికార్డుస్థాయిలో పెరుగుతున్నది. మే నెలలో నమోదయ్యే రికార్డుస్థాయి వాడకం మార్చి నెలలోనే నమోదవడం గమనార్హం. శుక్రవారం ఒక్కరోజే రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్తు డిమాండ్ 289.697 మిలియన్ యూనిట్లకు చేరింది. నిరుడు మార్చి చివరి వారంలో నమోదైన రికార్డు ఈ ఏడు మార్చి మొదటి వారంలోనే బద్దలైంది. నిరుడు మార్చి 30న రాష్ట్రంలో 15,497 మెగావాట్లు ఉండగా, ఈ ఏడాది మార్చి 8వ తేదీనే 15,623 మెగావాట్లతో ఆ రికార్డునే అధిగమించింది. ఈ ఏడాది మార్చి 14న 308.54 మిలియన్ యూనిట్లతో అత్యధిక విద్యుత్తు వినియోగం నమోదైంది.

మిగతా 2లో..

# బీఆర్ఎస్‌లో స్వేచ్ఛ లేదు

## అందుకే పార్టీ మారాల్సి వచ్చింది: దానం

**హైదరాబాద్, మార్చి 29 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎసలో స్వేచ్ఛ కరువవ్వడంతో పార్టీ మారాల్సి వచ్చిందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చెప్పారు. బంజారా హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఫిలింనగర్‌కు చెందిన వివిధ బస్తీల నాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. తమకు చెప్పకుండా పార్టీ మారడంపై ఆ నాయకులు ప్రశ్నించారు. దానం నాగేందర్ మాట్లాడుతూ.. కేసీఆర్‌ను కలవాలంటే ఆయన చుట్టూ ఉన్న అనేక మంది అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి పరిస్థితుల్లో రాజకీయ పార్టీలో పనిచేయడం సాధ్యం కాదని తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత కాంగ్రెస్ అధిష్ఠానం తనతో సంప్రదింపులు జరిపిందన్నారు. సికింద్రాబాద్

మిగతా 2లో..



## ప్రభుత్వం మారగానే

# చర్యలు...

### కాంగ్రెస్‌కు రూ.1823 కోట్ల పన్ను నోటీసుపై రాహుల్



# పదేళ్లు పార్టీని వాడుకున్నారు

## ఇప్పుడొదిలేశారు.. కెటిఆర్

**హైదరాబాద్,మార్చి 29 (అక్షరం న్యూస్):**
చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ రేపు వచ్చి ఇదే రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి.. కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా పార్టీలోకి రానివ్వం. వాళ్లకుండా తప్పకుండా బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్

మిగతా 2లో..



# ఇండియా కూటమిలో చేరమన్నా

హైదరాబాద్: బీఆర్ఎస్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు%ా% బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లోకి జంప్ అవుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు రాజ్యసభ ఎంపీ కే కేశవరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ వీడీ కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ కె.కేశరావు మీడియాతో మాట్లాడుతూ.. తాను 55 ఏళ్లుగా కాంగ్రెస్‌లో ఉన్నానని, కాంగ్రెస్ నుంచి నాలుగు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నానని పేర్కొన్నారు.

తనను సీడబ్ల్యూసీ సభ్యుడిగా చేసింది కాంగ్రెస్సేనని అన్నారు. మొదటగా 1998లో తెలంగాణ కోసం 40 మంది ఎమ్మెల్యేలతో సోనియాగాంధీ కి తెలంగాణ కోసం లెటర్ ఇచ్చామన్నారు. తెలంగాణ కోసం కాంగ్రెస్ ఎంపీలుగా ఎంతగానో పోరాడారని, తెలంగాణ ఉద్యమం ప్రజల్లో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌లో చేరాలనే ప్రతిపాదన వచ్చిందని కె.కేశవరావు అన్నారు . 55 ఏళ్ల తర్వాత బీఆర్ఎస్‌లో చేరానని, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందాలంటే ఎక్కువ మంది ఎంపీలు అవసరమన్నారు. కొన్ని కారణాల వల్ల ఆ రోజు బీఆర్ఎస్‌కు వెళ్లినట్లు తెలిపారు.

అయితే.. నిన్న కేసీఆర్‌ను కలిశానని, మీరు పార్టీ ని విడిచి పోవద్దు అన్నారని, తీర్థయాత్ర ముగిసింది అనుకుంటున్నానని, ఇప్పుడు నా సొంత పార్టీకి వస్తున్నానన్నారు. ఈ పార్టీలోనే నా తుది శ్వాస వరకు ఉంటానని, బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ లో విలీనం చేస్తాను అని కేసీఆర్ నా ముందే సోనియాగాంధీ కి చెప్పారని, కానీ ఆయన విలీనం చేయలేదన్నారు. నేను కాంగ్రెస్ లో ఉన్నప్పుడు 64 సార్లు రాజ్యసభ సమావేశాలకు వెళ్లానని, బీఆర్ఎస్ నుంచి 16 సార్లు మాత్రమే వెళ్లానని, కాంగ్రెస్ తో పాటు ఇండియా కూటమిలోకి వెళ్లాలని కేసీఆర్‌కు చెప్పానని, కానీ కేసీఆర్ మాత్రం తన మాట వినలేదన్నారు.

రేపు తన కుమార్తె విజయ లక్ష్మి కాంగ్రెస్‌లో జాయిన్ అవుతుందని, నేను ఢిల్లీ నాయకులతో చర్చించిన తర్వాత జాయినింగ్ డేట్ చెప్తానన్నారు. తనకు పార్టీ మారడంపై విప్ ఇస్తే అందుకు సమాధానం చెబుతానని అంటూ తనకు కేసీఆర్ రాజ్యసభ మాత్రమే ఇచ్చారన్నారు. మొదటిసారి రాజ్యసభ ఇచ్చినప్పుడు కాంగ్రెస్ వేసిన రెండవ ప్రాధాన్యత వోటు తోనే గెలిచానని ఆయన అన్నారు.

# మెజారిటీ సీట్లు గెలవాలి

నేతృత్వంలో మ్యానిఫెస్టో కమిటీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జులను నియమించి ఎన్నికల ప్రచారం చేపట్టాలని సూచించారు. దేశంలో తెలంగాణ మాడల్ పాలన బాగుందని పార్టీ జాతీయ నాయకత్వం కితాబు ఇవ్వడం గర్వకారణమని, ఇది సమిష్టి కృషి వల్లనే సాధ్యమైందని తెలిపారు.

తుక్కుగూడ సభలో కాంగ్రెస్ జాతీయ మ్యానిఫెస్టో : భట్టి

రంగారెడ్డి జిల్లా పరిధిలోని తుక్కుగూడలో ఏప్రిల్ 6న నిర్వహించే బహిరంగసభలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో చర్చించిన విషయాలను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీతో కలిసి కలిసి మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో వందరోజుల ప్రభుత్వ పాలనపై చర్చించామని, అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలిచే వ్యూహంపై చర్చించామని భట్టి వివరించారు. తమ ప్రభుత్వం చేసిన పనులు, చేపట్టబోయే విషయాలను సభలో ప్రజలకు వివరిస్తామని తెలిపారు. తెలంగాణను ఒక మాడల్‌గా తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని చెప్పారు. ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి తుక్కుగూడ సభ నాందిగా భావిస్తున్నామని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను దేశవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని గుర్తించకపోగా, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. పంట నష్టంపై నివేదిక రాగానే రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఐదారు నెలలపాటు రైతుబంధు సాయం వేసేదని, తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే రైతుబంధు వేయడం లేదని విమర్శించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెళ్లి పంటలను పరిశీలించినా తమకు కానీ, రైతులకు గానీ ఒరిగేదేమీ లేదని మంత్రి తుమ్మల విమర్శించారు.

## ప్రభుత్వం మారగానే

# చర్యలు...

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ రూ.1823 కోట్లు చెల్లించాలంటూ ఆదాయం పన్ను విభాగం నుంచి నోటీసు రావడంతో కాంగ్రెస్ పార్టీ గుర్రుమంటోంది. ఇది ఆర్థికంగా పార్టీని కృంగదీసే ప్రయత్నమని, టాక్స్ టెర్రరిజమని మండిపడింది. దీనిపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ సూటిగా స్పందించారు. ప్రభుత్వం మారిన తర్వాత తాము తప్పనిసరిగా ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

2017-2018, 2021-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1800 కోట్లకు పైగా డిమాండ్ నోటీసులును కాంగ్రెస్ పార్టీకి ఐటీ విభాగం శుక్రవారంనాడు పంపించింది. 2017-2021 మధ్య కాలానికి ఐటీ విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ వేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు గురువారం కొట్టివేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి తాజా నోటీసులను ఐటీ విభాగం పంపింది. దీనిపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదకగా స్పందించారు. "ప్రభుత్వం మారినప్పుడు... ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న వారిపై కచ్చితంగా మేము చర్యలు తీసుకుంటాం. ఏ ఒక్కరూ మళ్లీ ఇలాంటి పనులకు ఒడిగడ్డే సాహసం చేయని రీతిలోనే ఈ చర్యలు ఉంటాయి. ఇది నా హామీ" అని రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఆదాయం పన్ను అధికారులు రూ.200 కోట్ల పెనాల్టీ విధించడం, నిధులు స్తంభింప చేయడంతో ఇబ్బంది పడుతోంది. హైకోర్టు నుంచి కూడా ఎలాంటి ఉపశమనం దొరకలేదు. దీంతో లోక్‌సభ ఎన్నికలకు ముందే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశాలున్నాయి. దీనిపై ఆ పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్ తాజా సంకేతాలిచ్చారు. పన్ను చట్టాలను బీజేపీ తీవ్రంగా ఉల్లంఘిస్తోందని, ఇందుకు ఆ కాషాయ పార్టీ నుంచి రూ,4,600 కోట్లు వసూలు చేయాలని అన్నారు. కాంగ్రెస్, విపక్ష పార్టీలను లక్ష్యంగా చేసుకునేందుకు ఐటీ శాఖను బీజేపీ పావుగా వాడుకుంటోందని, దీనిపై సుప్రీంకోర్టును కాంగ్రెస్ పార్టీ అశ్రయిస్తుందని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్ల స్కామ్‌ను ఉపయోగిచి బీజేపీ రూ.8,200 కోట్లు వసూలు చేసిందని, పన్ను ఉగ్రవాదంలో ఆ పార్టీ నిమగ్నమైందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ విమర్శించారు.

# పదేళ్లు పార్టీని వాడుకున్నారు

విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని స్పందించారు.

పోయే నాయకులు వెళ్లేటప్పుడు కొన్ని రాళ్లు వేసి వెళ్తారు%ా% వాళ్ళు చేస్తున్న విమర్శలపైన వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నాను%ా% కాలమే అన్నిటికీ సమాధానం చెబుతుందని అన్నారు. ఈరోజు నాయకులు పార్టీని వదిలేసినా%ా% పార్టీ శ్రేణుల కోసం నేను స్వయంగా పనిచేస్తా అన్నారు. ఇన్ని రోజులు పార్టీ కోసం, నాయకుల కోసం పనిచేసిన కార్యకర్తల కోసం నేను స్వయంగా వస్తా.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకుంటా అని హామీ ఇచ్చిన కేటీఆర్ అన్నారు. రంజిత్ రెడ్డి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరారన్నారు.

2014లో విశ్వేశ్వర్ రెడ్డిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఎంపీగా చేసినం%ా% 2019లో రంజిత్ రెడ్డి మాధురి పార్టీని వదిలి కాంగ్రెస్లో చేరితే చేవెళ్ల ప్రజల చైతన్యంతో ఓడిపోయినారని తెలిపారు. కేసీఆర్ కుమార్తె అరెస్ట్ అయిన రోజు నవ్వుకుంటూ కాంగ్రెస్లోకి పోయిన రంజిత్ రెడ్డి%ా% పట్నం మహేందర్ రెడ్డిల పైన మన పార్టీ కార్యకర్తలు పగ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే మహేందర్రెడ్డి, రంజిత్ రెడ్డిలు మళ్ళీ వచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్న పార్టీలోకి రానీయమన్నారు. మల్కాజిగిరిలో పోటీ చేయాలని సీఎం కే విసిరిన సవాలు రేవంత్ రెడ్డి స్పందించలేదన్నారు. ఆయన సొంత సిట్టింగ్ ఎంపి స్థానంలోనే పోటీకి వెనకంజ వేసిన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న పార్లమెంట్ సీట్లను గెలిపిస్తామని అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.

ఎన్నికల హామీలపై ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకే ఈ డ్రామాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేవారు. రైతులకు రుణమాఫీ, 4000 పించన్లు, 2500 మహిళలకు, అందరికీ ఉచిత కరెంటు ఇలాంటి అన్ని హామీలు తుంగలో తొక్కిను అంటూ మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు పోయినవి, ఆరు గారడీలు మిగిలినవి.. రాష్ట్రంలో ఏవర్గం ఈ రోజు కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఉన్నారో చెప్పాలి? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇయ్యాలని డిమాండ్ చేశారు. రేవంత్ 5 ఏండ్లు ప్రభుత్వంలో ఉండు.. నీ 420 హామీలు నేరవేర్చు%ా% నీకు నల్లగొండ, ఖమ్మం నాయకులే మానవబాంబులు అవుతారని కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీ బీ-టీమ్ అన్నారు.

కానీ ఎన్నికల తర్వతా రేవంత్ రెడ్డి బీజేపీ బీ-టీమ్ గా మారిందని అన్నారు. రేవంత్ రెడ్డి.. రాహుల్ కోసం పనిచేస్తున్నారా లేదా మోడీ కోసమా చెప్పాలన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్ల కన్నా ఎక్కువ వచ్చే పరిస్థితి లేదు బిజెపిని అపేందుకు బలమైన స్థానిక నేతలే అని గుర్తుంచుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ కి ఓటు వేస్తే, అది బిజెపికి లాభం అవుతుందన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉండేందుకు ముందుకు వచ్చిన గొప్ప నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన నాయకుడు జ్ఞానేశ్వర్ అని తెలిపారు.

# జైల్లో చిప్పకూడే.

## కేటీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసుపై తొలిసారి స్పందించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. శుక్రవారం గాంధీభవన్‌లో వాల్మీకి, బోయలతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ ముగియగానే వాల్మీకి, బోయల డిమాండ్లు నెరవేరుస్తామన్నారు. గద్వాల్, ఆలంపూర్ ప్రాంతంలోని బోయల గురించి తనకు తెలుసన్నారు. ఇప్పుడు అందరూ ఒకవైపు రండి.. మన ప్రభుత్వం ఉందన్నారు.

ఢిల్లీలో కూడా మన పరిపాలనను అభినందిస్తున్నారని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. ఎవరు ఏ సమస్య వచ్చినా.. వాటి పరిష్కారం కోసం పనిచేస్తున్నామన్నారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే కుట్ర జరుగుతోందన్నారు. రేవంత్ రెడ్డిని దెబ్బతీయాలని బీజేపీ, బీఆర్ఎస్ ఏకమయ్యాయని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాకు డీకే అరుణ ఏం చేశారని ప్రశ్నించారు.

పాలమూరు ప్రాజెక్టుకు డీకే అరుణ జాతీయ హెూదా తీసుకురావచ్చు కదా అని అన్నారు. కానీ, పార్టీలో మాత్రం జాతీయ పదవి తెచ్చుకున్నారని డీకే అరుణపై విమర్శలు ఎక్కుపెట్టారు. ఎంపీ ఎన్నికల తర్వాత సంపత్‌కు కాంగ్రెస్‌లో మంచి పదవి వస్తుందన్నారు. వాల్మీకి, బోయలను ఆదుకునే బాధ్యత తాను తీసుకుంటానని రేవంత్ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 200 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ గెలవబోతోందని సీఎం రేవంత్ చెప్పారు. ఓటు విలువ తెలుసు.. అందుకే ఢిల్లీ నుంచి వచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసినట్లు తెలిపారు.

మీకు జైల్లో చిప్పకూడే: కేటీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్

ఫోన్ ట్యాపింగ్ కేసుపై స్పందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ చేసి.. భార్యాభర్తలు ఏం మాట్లాడుకున్నారో కూడా విన్నారని ఆరోపించారు. ట్యాపింగ్ చేసి వింటే ఏమవుతుందని కేటీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఫోన్లు వినేందుకు వీళ్లకేం పని.. ఎవరైనా బరితెగించి ఇలా మాట్లాడుతారా? అని ప్రశ్నించారు. ట్యాపింగ్ చేసినవారు జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుందని సీఎం రేవంత్ హెచ్చరించారు.



# బీఆర్ఎస్‌లో స్వేచ్ఛ లేదు

పార్లమెంట్ నియోజకవర్గానికి బలమైన అభ్యర్థి లేకపోవడంతో పాటు సర్వే సంస్థలు తన పేరు సూచించడంతో అనుకోకుండా సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి వచ్చిందన్నారు. ఈ విషయం తన కుటుంబసభ్యులకు కూడా తెలియదని చెప్పారు. కాంగ్రెసలో చేరడం అనుకోకుండా జరిగిన పరిణామమని, జరిగింది మరిచిపోయి రాబోయే లక్ష్యం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఎంపీగా గెలిస్తే బస్తీల రూపరేఖలను మార్చవచ్చని, మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.

## రికార్డుస్థాయిలో విద్యుత్తు

# వినియోగం

ఎండలు మండుతుండటం, వరుసగా సెలవుల కారణంగా అంతా ఇంటిపట్టునే ఉండటంతో పట్టణ ప్రాంతాల్లో వినియోగం అమాంతం పెరుగుతున్నది. గ్రేటర్ హైదరాబాద్‌లోనే 15 శాతం డొమెస్టిక్ విద్యుత్తు వినియోగం పెరిగింది. గ్రేటర్‌లో వినియోగదారుల సంఖ్య పెరుగుదలతో విద్యుత్తు డిమాండ్ మరింతగా పెరిగింది.

వ్యవసాయానికీ పెరిగిన డిమాండ్

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికీ విద్యుత్తు డిమాండ్ సైతం పెరిగింది. చెరువుల, వాగులు ఎండిపోయాయి. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులంతా బోర్లు, బావుల మీదున్న విద్యుత్తు మోటర్లపై ఆధారపడుతున్నారు. దీంతో వ్యవసాయానికి సరఫరా అవుతున్న విద్యుత్తు 2-5 శాతం పెరిగింది. దీంతో రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాపై డేంజర్‌బెల్స్ మోగుతున్నాయి. ఎండలు మరింతగా పెరిగితే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్తు అందుతుందా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో విద్యుత్తు డిమాండ్, సరఫరా తీరుపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో రికార్డుల నమోదు

దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్‌లో విద్యుత్తు వినియోగం రికార్డులనే తిరగరాస్తున్నది. నిరుడు మే 19న 79.33 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగంతో రికార్డు నమోదైంది. గత గురువారం ఒక్క గ్రేటర్‌లోనే 79.48 మిలియన్ యూనిట్ల రికార్డుస్థాయి విద్యుత్తు వినియోగం నమోదు కావడం గమనార్హం. నిరుడు మార్చిలో గ్రేటర్ అత్యధిక విద్యుత్తు వినియోగం 67.97 మిలియన్ యూనిట్లు మాత్రమే. మార్చి నెల సరాసరి విద్యుత్తు వినియోగం 57.84 మిలియన్ యూనిట్లు. ఈ ఏడాది మార్చి వరకు సరాసరి విద్యుత్తు వినియోగం 70.96 మిలియన్ యూనిట్లకు చేరనున్నది. దీంతో దాదాపు 22.7 శాతం పెరుగుదల నమోదైంది. 15 జిల్లాలతో కూడిన టీఎస్ఎస్పీడీసీఎల్ పరిధిలో పరిశీలిస్తే 2023 మార్చి 3న 188.60 మిలియన్ యూనిట్లు వినియోగం కాగా, ఈ ఏడాది మార్చి 13న గరిష్ఠగా 202.45 మిలియన్ యూనిట్లుగా నమోదైంది.

## వారం రోజుల్లో పూర్తి మార్పు రావాలి



**నిజామాబాద్, మార్చి 29 (అక్షరం న్యూస్) :**

నిజామాబాద్ నగరంలో వాటర్ ఫిల్టర్ బెడ్లు పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయని, వారం రోజుల్లో పూర్తిగా మార్పు రావాలని, లేకుంటే చర్యలు తప్పవని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఇందూర్ జిల్లా నగరపాలక సంస్థ మంచినీటి కోసం నిర్మించిన అలి సాగర్, ఖిల్లా వాటర్ ఫిల్టర్ బెడ్ లకు శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ%ా% నగరంలో పలు డివిజన్ లో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రజలు మంచినీటి ఫిల్టరింగ్ ఎలా జరుగుతుందని పరిశీలించారు. అలిసాగర్ ప్రాజె క్టు పూర్తి సామర్థ్యం 0.30 టీఎ మ్ సి ఉండగా ఇప్పుడు ఉన్న నీటి సామర్థ్యం రెండు నెలలకు సరిపోతుందని తెలిపారు.

కానీ సగం యంత్రాలు పనిచేయడం లేదని అధికారులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని వారిపై మండిపడ్డారు. ఖిల్లా వాటర్ ఫిల్టర్ కూడా చాలా దారుణమైన దుస్థితి ఉందని, సరైన మెయింటెనెన్స్ లేక ఫిల్టర్ అయినా నీటిలో నాచు, వేస్ట్ పదార్థాలు చెత్త పేరుకుపోయి ఉన్నాయని, ప్రజల జీవితాలతో ఇరిగేషన్ అధికారులు ఆడుకుంటున్నారని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడ్డారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో దీని పై నివేదిక ఇవ్వాలని, యంత్రాలన్నీ పని చేసే విధంగా చర్యలు తీసుకొని, స్వచ్ఛమైన త్రాగు నీటిని నగర ప్రజలకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్ ఎం సి కార్పొరేటర్స్, మండల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు మరో షాక్..

## కాంగ్రెస్ లో చేరిన మాజీ మేయర్

**నిజామాబాద్, మార్చి 29 (అక్షరం న్యూస్) :**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ లో చేరానని మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం తెలిపారు. అకుంఠిత దీక్షాపరులు.. పట్టు వదలని విక్రమార్కులు%ా%తెలంగాణ ప్రజల పరిపూర్ణ దీవెనలు కలిగి ఉన్న ప్రజా సేవకులు.. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై నిజామాబాద్ నగర బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో మాజీ మేయర్ ఆకుల సుజాత ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

మాజీ కార్పొరేటర్ కెప్టెన్ తేజస్విని శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కోఆప్షన్ సభ్యులు టి చంద్రకళ, అంత రెడ్డి లతా దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు వై.గంగామణి నరేందర్ గౌడ్, గోపు సుగుణ లక్ష్మణ్, పుప్పాల విజయ బాజన్న, శ్రీహరి నాయక్, మాజీ కార్పొరేటర్ పంచ రెడ్డి సూరి, మాజీ కార్పొరేటర్ పోతుల పురుషోత్తం, జెండా బాలాజీ, ఆలయ మాజీ చైర్మన్ ముత్యాల ప్రకాష్, 6వ డివిజన్ అధ్యక్షులు చిన్నంగారి గంగారెడ్డి, రియల్ ఎస్టేట్ అధ్యక్షులు ఎద్దండి మధుసూదన్ రెడ్డి, మావూరి పెద్దులు, సలేందర్ బాబురావు, జాగృతి నాయకులు చింతకాయల రంజిత అపర్ణ, మాజీ పురం సభ్యులు ఎలదండి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు మాకు రవి, గంగస్థాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రమేష్, బీసీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు వీర్ కుమార్ లు కాంగ్రెస్ కండువా కప్పు కున్నారు.



# గత మే నెల రికార్డులు.. మార్చిలోనే బద్దలు



**గ్రేటర్‌లో ఈనెల 28న రికార్డు స్థాయిలో.. 79.48 మిలియన్ల యూనిట్ల వినియోగం**
**గత మార్చిలో 67.97మిలియన్ యూనిట్లు మాత్రమే**
**ఈ ఏడాది దాదాపు 22.7 శాతం పెరిగిన వినియోగం**

**హైదరాబాద్, మార్చి 29 (అక్షరం న్యూస్) :**
గ్రేటర్‌లో ఊహించని విధంగా విద్యుత్ వినియోగం నమోదవుతున్నది. ప్రతియేటా వేసవి విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, రికార్డు స్థాయిలో నమోదవుతుండడం చర్చనీయాంశంగా మారింది. విద్యుత్ వినియోగంలో మే నెలలో నమోదయ్యే రికార్డులు ఈసారి మార్చి నెలలోనే నమోదవుతున్నాయి. తాజాగా గురువారం (మార్చి 28న) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 79.48 మిలియన్ యూనిట్ల రికార్డు స్థాయి విద్యుత్ వినియోగం నమోదైందని అధికారులు తెలిపారు.

గతేడాది(2023) మే 19న 79.33 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అత్యధిక రికార్డుగా నమోదైతే, ఈ ఏడాది మాత్రం మార్చి 28నే దాన్ని మించి నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. గతేడాది మార్చి నెలలో అత్యధిక విద్యుత్ వినియోగం 67.97 మిలియన్ యూనిట్లు మాత్రమే. గతేడాది మార్చి నెల సరాసరి విద్యుత్ వినియోగం 70.96 మిలియన్ యూనిట్లు. దాదాపు 22.7 శాతం పెరుగుదల నమోదైంది. ఈ సీజన్‌లో విద్యుత్ వినియోగం 90 మిలియన్లకు చేరే అవకాశం ఉన్నదని, డిమాండ్ ఎంత పెరిగినా తట్టుకునేందుకు గాను అదనపు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర అసరమైన ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

విద్యుత్ సరఫరాపై 24/7 పర్యవేక్షణ
గ్రేటర్‌లో విద్యుత్ సరఫరా తీరుపై ప్రతి రోజు ఉదయం 8:30 గంటలకు అన్ని జోన్లు, సర్కిళ్ల పరిధిలోని సీజీఎంలు, ఎస్ఈలతో సీఎండీ ముషారఫ్ ఫరూఖీ టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు విద్యుత్ డిమాండ్, సరఫరాలో విద్యుత్ అంతరాయాలు, సిబ్బంది హాజరు వంటి నివేదికలు పరిశీలించడం చేస్తున్నారు. దీనికి తోడు సమస్యాత్మక ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు.

ఫ్యూజ్ ఆఫ్ కాల్ వ్యవస్థ బలోపేతం
అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసీ) కార్యాలయాల బలోపేతం కోసం సీబీడీ లైన్స్ వంటి ఇతర విభాగాలను ఏకీకరణ చేసి ఆపరేషన్ అసిస్టెంట్ ఇంజినీర్లకు బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ పరిధిలోని 212 సెక్షన్ స్థాయి ఎఫ్ఓసీల్లో దాదాపు 800 మంది సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారు. దీనికి తోడు పీక్ అవర్స్ ముగిసే వరకు ప్రతి రోజు 9 గంటల వరకు విధుల్లోనే అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండేలా సీఎండీ ఆదేశించారు. వారానికి ఒకసారి సీజీఎం, ఎస్ఈలు విధిగా బస్తీల్లో, కాలనీల్లో పర్యటించాలని ఆదేశించారు.

# కొనసాగుతున్న తనిఖీలు

## రూ.2.86 కోట్ల నగదు సీజ్

**హైదరాబాద్, మార్చి 29 (అక్షరం న్యూస్) :**
ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా గ్రేటర్ వ్యాప్తంగా ఫ్లయింగ్ స్కాడ్ విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగానే ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో రూ.2.86 కోట్ల నగదును సీజ్ చేసినట్లు ఎన్నికల అధికారి రోనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.51.76 లక్షల విలువ గల ఇతర వస్తువులను పట్టుకున్నట్లు ఆయన వివరించారు.

11 కేసుల్లో రూ. 50వేలకు మించి, ఆధారాలు లేని రూ.80,03,590 నగదు సీజ్ చేయగా, 9 కేసులకు సంబంధించి రూ.20,74,590 విడుదల చేసినట్లు రోనాల్డ్ రాస్ తెలిపారు. సీజ్ చేసిన నగదులో రూ.10 లక్షలకు మించి పట్టుబడిన రెండు కేసులను ఐటీ శాఖకు బదిలీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 10 కేసుల్లో రూ.77,03,590 సీజ్ చేయగా, 8 కేసులకు సంబంధించి రూ.17,74,590 నగదు రిలీజ్ చేశామని, రూ.59,29,000 నగదుకు సంబంధించి రెండు కేసులను ఐటీ శాఖకు పంపినట్లు పేర్కొన్నారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఒక కేసులో రూ.3 లక్షలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు సమర్పించడంతో విడుదల చేశామని తెలిపారు. అత్యవసరమైన కేసులను (పర్యాటకులు) వెంటనే పరిశీలించి నగదును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ



చైర్మన్ 9618888110, కమిటీ కన్వీనర్ మొబైల్ నంబర్ 9177872249లో సంప్రదించాలని సూచించారు.


## ఇంటర్ కళాశాలలకు వేసవి సెలవులు...ఎప్పటినుంచంటే..?

**హైదరాబాద్, మార్చి 29 (అక్షరం న్యూస్) :**

తెలంగాణలోని ఇంటర్ కళాశాలలకు విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించింది. ఇంటర్ పరీక్షలు ముగిసిన క్రమంలో ఇంటర్ బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక, ఈ సంవత్సరం ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు మార్చి 30 వ తేదీని చివరి వర్కింగ్ డేగా ప్రకటించింది. దీంతో మార్చి 31వ తేదీ నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జూనియర్, ఎయిడెడ్ ఇంటర్ కాలేజీలకు మార్చి 31వ తేదీ నుంచి మే31వ తేదీ వరకు సెలవులు ఉండనున్నట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. జూన్ 1 వ తేదీ నుంచి ఇంటర్ కాలేజీలు తెరుచుకోనున్నాయి.
గత నెల 28 నుంచి ఈనెల 18 వరకు ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ సంవత్సరం మొత్తం 9 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 4,78,527 మంది ఇంటర్ ఫస్ట్ ఇయర్ కాగా, 4 లక్షలకుపైగా ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు ఉన్నారు. ఈ సారి పరీక్షలకు మొత్తం 9,22,520 మంది విద్యార్థులు పరీక్ష ఫీజును చెల్లించారు.
ఇంటర్ పరీక్షలు పూర్తయిన సందర్భంగా ఇంటర్ కళాశాలలకు ప్రభుత్వం వేసవి సెలవులను ప్రకటించేసింది. దీంతో రాష్ట్రంలోని అన్నిఇంటర్ కళాశాలకు మార్చి 31నుంచి మే 31వరకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి జూన్ 1వ తేదీన కాలేజీలు తెరుచుకోనున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలన్నీ దీనిని తూచ తప్పకుండా పాటించాలని అధికారులు సూచించారు. ఎవరైనా కళాశాలలను నిర్వహిస్తే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఇంటర్ బోర్డు ప్రకటన అనంతరం ఇంటర్ కళాశాలలల్లో అడ్మిషన్లు తీసుకోవాలని కూడా ఇంటర్ బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది.



## ఓల్డ్ స్క్రాప్ గోదాంలో అగ్ని ప్రమాదం



**హైదరాబాద్, మార్చి 29 (అక్షరం న్యూస్) :**
నివాస ప్రాంతాల్లో ఉన్న ఓల్డ్ స్క్రాప్ గోదాంలో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఘటన శుక్రవారం శంషాబాద్ పట్టణంలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని రాళ్లగూడ రోడ్డులో ఉన్న కేజీఎస్ ఓల్డ్ స్క్రాప్ గోదాంలో ఉదయం 10 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగినట్టు సమాచారం రావడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫైర్, మున్సిపల్ సిబ్బంది కలిసి మంటలు అదుపుచేశారు.

నివాస ప్రాంతాల్లో గోదాంలకు అనుమతి ఇవ్వకూడదని స్థానికులు కోరారు. స్థానిక మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలన్నారు. గోదాం చుట్టూ ఉన్న చెత్తకు ఎవరో నిప్పుపెట్టారని, దీంతో అగ్నిప్రమాదం సంభవించిందని గోదాం యజమాని మహ్మద్ జహంగీర్ తెలిపారు. దాదాపు రూ. 10 లక్షల మేరకు ఆస్తి నష్ట జరిగినట్టు పేర్కొన్నారు. లక్షకు పైగా జనాభా ఉన్న ఈ ప్రాంతంలో ఒక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ బాలరాజు తెలిపారు.

# కాంగ్రెస్ వరంగల్ ఎంపీ టికెట్ ఎవరికి?

### కుమార్తెతో సహా కడియం శ్రీహరి జంప్‌తో చర్చ!!



కేసీఆర్ కు వరుస షాకులు తగులుతున్నాయి. నమ్ముకున్న నాయకులంతా నట్టేట ముంచి పోతున్నారు. నిన్న మొన్నటివరకు బీఆర్ఎస్ పార్టీలో కీలక పదవులను అనుభవించిన, కీలకంగా వ్యవహరించిన కడియం శ్రీహరి ఊహించని షాక్ ఇచ్చి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్నారు. ఇప్పటికే పసునూరి దయాకర్ కాంగ్రెస్ లో చేరగా, తాటికొండ రాజయ్య కూడా కాంగ్రెస్ వంకే చూస్తున్నారు.దీంతో కాంగ్రెస్ టికెట్ ఎవరికి అన్నది తెలంగాణాలో ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరుగుతున్న చర్చ.

వరంగల్ కాంగ్రెస్ టికెట్ పై పీటముడి వీడటం లేదు. ఒక్కొక్కరుగా కీలక నేతలు కాంగ్రెస్ బాట పడుతుంటే టికెట్ పై కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం పోస్ట్ పోన్ చేస్తూ వెళ్తుంది. తాజాగా కడియం శ్రీహరి ఆయన తన కుమార్తె కావ్య తో కలిసి నిన్న రాత్రి హుటాహుటిన ఢిల్లీ బయలుదేరారు. బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి అభ్యర్థిగా ప్రకటించిన కడియం కావ్యతాను పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ప్రకటన అనంతరం, తండ్రి కడియం శ్రీహరి తో కలిసి ఢిల్లీ వెళ్లారు. ప్రస్తుతం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీలో నిన్నటి వరకు కీలక భూమిక పోషించిన నేత. ప్రస్తుతం మారుతున్న తాజా రాజకీయ పరిణామాలతో కుమార్తెతో కలిసి కడియం శ్రీహరి ఢిల్లీ బాట పట్టారు. ఆమె వచ్చిన తర్వాతే కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమయ్యారని సమాచారం. ఈరోజు ఏఐసిసి పెద్దలను కలిసిన అనంతరం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు.

వరంగల్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ వచ్చే అవకాశం ఉందని స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. అయితే గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరిని పోటీ చేయమని అడుగుతున్నట్టు, కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ నుండి తమ కుమార్తెకు టికెట్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నట్టు సమాచారం. అయితే కడియం శ్రీహరికే టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుంది.

ఈనెల 31వ తేదీన కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించనున్న నేపథ్యంలో కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కడియం కావ్య కాంగ్రెస్లో చేరితే పరిణామాలు ఏ విధంగా మారుతాయి? వీరిలో ఎవరికి కాంగ్రెస్ టికెట్ వస్తుంది. మరోవైపు సీపీఐ పొత్తుల నేపథ్యంలో వరంగల్ టికెట్ తమకు కావాలని పట్టు పడుతుంది. తమ అభ్యర్థిగా బీఆర్ లెనిన్ పేరును ప్రకటించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ వరంగల్ ఎంపీ టికెట్ ఎవరికి అన్నది అనేది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా ఈసారి వరంగల్ లో ఊహించని పోటీ నెలకొంది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ



**అదిలాబాద్ (అక్షరం న్యూస్) :**
: ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బోజ్జుతో కలిసి సీఎం నివాసగృహంలో రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ టికెట్టు ఖరారు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.
తొలిసారి మహిళా అభ్యర్థిగా అవకాశం కల్పించినందున పార్టీకి రుణపడి ఉంటానని ఎన్నికల ప్రచారంలో అందరితో కలుపుకొని వెళ్తానని సీఎంకు మాటిచ్చారు. శనివారం కౌటాల మండలం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్టు మంత్రి సీతక్క సీఎంకు వివరించారు. ఆమె వెంట టిపిసిసి జనరల్ సెక్రెటరీ సత్తు మల్లేష్ ఉన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మున్సిపల్ పాలకవర్గం

**ఆర్మూర్, మార్చి 29: (అక్షరం న్యూస్) :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్, వైస్ చైర్మన్ షేక్ మున్ను తో పాటు పాలకవర్గ సభ్యులు కలిసి పుష్పగుచ్చమిచ్చి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్ కలిశారు. ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి, మున్సిపల్ నూతన భవనానికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి కి వినతి పత్రాన్ని అందించారు. దీనికి రేవంత్ రెడ్డి స్పందించి తొందరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజయ్ సింగ్ బబ్లు, పండిత్ పవన్, కౌన్సిలర్ లు ఇట్టడి నరసారెడ్డి, శాల ప్రసాద్, రవి గౌడ్, ఆకుల రాము, ఎస్ ఆర్ రమేష్, అతిక్, ఫయాజ్, ఇంతియాజ్, కొంతం మంజుల మురళి, వనం శేఖర్, శివ, బారడ్ రమేష్, తాటి హనుమాన్లు, రంగన్న, బాదం రాజ్ కుమార్, రింగుల భూషణ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, నాయకులు ఫాయీం, అజ్జు, మారుతి రెడ్డి, రాజు భాయ్, రవీందర్ రెడ్డి, జిమ్మీ రవి, బూపెందర్, హబీబ్, మహమ్మద్ అలీ, ఎస్.కె బబ్లు, శ్రీకాంత్ తదితరులు కలిశారు.



# రైతులతో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంటరాక్షన్ సమావేశం



జ్యోతి నగర్ మార్చ్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇంటిగ్రేటెడ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ సెంటర్-ఎన్టిపిసి రామగుండం యొక్క సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్టిపిసి మిలీనియం హాల్ రైతులతో పరిచయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్టి టి పి సి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు అధ్యక్షత వహించారు, అక్కడ ఓపెన్ ఫోరమ్‌లో రైతులతో మాట్లాడారు.10 ఐఎల్‌డిసిల నుండి సేకరించిన ప్రధాన లబ్ధిదారులైన గృహనిర్మాతలు మహిళా పాడి రైతులు పాల్గొని ఇటువంటి జీవనోపాధి కార్యక్రమాలపై తమ అనుభవాలను పంచుకున్నారు.ఇటువంటి విశిష్టమైన కార్యక్రమాలను ప్రారంభించినందుకు రైతులందరూ ఎన్టిపిసిని అభినందించారు, వారు కృత్రిమ గర్భధారణ మరియు సహాయక చర్యలు తమకు రూ.15000-22000 వరకు నెలవారీ ఆదాయాన్ని పొందడంలో దోహదపడ్డాయని వారు తెలియజేశారు.ఈ 5 సంవత్సరాల ఐ ఎల్ డి సి ప్రాజెక్ట్ ముగుస్తున్నందున (ఏప్రిల్-2019లో ప్రారంభించబడింది) ఈ కార్యక్రమాన్ని పొడిగించాలని రైతులు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం శామ్యూల్ ప్రశాంత్ పివీ శర్మ, రాష్ట్ర అధినేత- జె.కె. కార్యక్రమంలో ట్రస్టు, ఎన్‌టీపీసీ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలి సిఐటియు డిమాండ్



జ్యోతి నగర్ మార్చి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక పాలసీ ని ప్రకటించాలని, ప్రజా పాలన లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ ను పంపిస్తూ, శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి ప్లాంట్ గెట్ 2 వద్ద కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గడచిన పదేళ్లలో రాష్ట్రంలో కార్మిక రంగంలో జరిగిన అనేక సమ్మెలు, ఉద్యమాలు, పోరాటాలను ఉక్కు పాదంతో అన్చివేసిందని, కనీస వేతన జీవోల కాల పరిమితి ముగిసినప్పటికీ, ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తూ, కార్మిక కుటుంబాలు చాలీచాలని వేతనాలతో గత 10 సంవత్సరాలుగా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని,కార్మిక రంగాన్ని నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడం జరిగిందని, ప్రజా పాలన అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమేకనీస వేతన జీవోలపై ప్రభుత్వం ఇచ్చిన ప్రీలిమినరీ నోటిఫికేషన్ రద్దుచేసి గత ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 22 ను గెజిట్ చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000/- లు కనీస బేసిక్ గా ఉండేల కనీస వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కే రాజకుమార్, ఏ చంద్రమౌళి, టి శ్రీనివాస్, వెంకన్న,వి శ్రీనివాస్, రవి, పరమేష్, భాస్కర్, శ్రీనివాస్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలి..

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**





ఖమ్మం/ తల్లాడ మార్చి 29 (అక్షరంన్యూస్)రానున్న లోకసభ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 సెగ్మెంట్ల వారిగా స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం ల ఏర్పాట్లకు అధికారులకు సూచనలు చేశారు. క్రొత్తగా నియమిస్తున్న రెండో అంతస్తులో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం లు అనువుగా చూసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూంలకు కిటికీలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఫెన్సింగ్ ను తిరిగి ఉపయోగించాలన్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లు, పోస్టల్ బ్యాలెట్ లకు గదులు సిద్ధం చేయాలన్నారు. 25 అగ్నిమాపక పరికరాలు ఇప్పటికి ఇక్కడే ఉన్నట్లు, అదనంగా కావాల్సిన వాటిఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ లకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడివో లను తమ తమ మండల పరిధిలో ఎన్నికల సంబంధ అన్ని ఏర్పాట్లపై బాధ్యత పెట్టాలన్నారు. కేంద్రీకృత రిషిప్షన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రవేశం, నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. పెద్ద సమూహాన్ని హ్యాండిల్ చేసే టాస్క్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఇవిఎం ల రవాణా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిషిప్షన్ కేంద్రం లో రెయిన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఒకే భవనంలో 7 సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ జరగనున్నందున, ఏ సెగ్మెంట్ కు సంబంధించిన ఇవిఎం లు ఆ సెగ్మెంట్ కు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవిఎం తరలింపు సిబ్బందికి సెగ్మెంట్ ల వారిగా కలర్ కోడ్ తో టీ షర్టులు ఇవ్వాలని, సెగ్మెంట్ల పేరు వాటిపై ప్రింట్ చేయించాలని అన్నారు. సెగ్మెంట్లకు సంబంధించి, నామ సూచికలు, బ్యానర్లు, స్టిక్కర్లు, రూట్ మ్యాప్ లు తదితర అన్నిటిపై ఆయా సెగ్మెంట్ కి కేటాయించిన రంగునే వాడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ సెగ్మెంట్ కి వెళ్లే వారిని ఆ సెగ్మెంట్ కి వెళ్లేలా ప్రవేశం దగ్గర బాధ్యత గల అధికారిని ఉంచి, మార్గదర్శనం చేసేలా చూడాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. శిక్షణ కు సంబంధించి పిపిటి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి లో లాడ్జ్ పై నుండి పడి యువకుడు మృతి

జ్యోతి నగర్ మార్చ్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లోని మనీ లీలా లాడ్జి నాలుగో అంతస్తు పై నుంచి కిందపడి చత్తీస్గడ్ కోర్బా కు చెందినన్ దర్శన్ సింగ్ (24) మృతి చెందాడని ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ చెప్పారు. క్రేన్ కు సంబంధించిన మార్కెటింగ్ కోసం వచ్చిన శుక్రవారం సాయంత్రం ఇద్దరు లాడ్జి తీసుకొని ఉన్నారని తెల్లవారి చూస్తే దర్శన్ సింగ్ పైనుంచి పడి మరణించాడు అని ఆయన చెప్పారు. కేసు నమోదు చేసుకుని అన్ని కోనాలను దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు. దర్శన్ సింగ్ కావాలని ఆత్మహత్య చేసుకున్నాడా ప్రమాదవశాత్తు కిందపడ్డాడా లేదా ఎవరైనా నెట్టేసారా అనే విషయమై వివరాలు సేకరిస్తున్నామని అన్నారు.

# అభివృద్ధిలో రోడ్ల వెడల్పుకు సహకరిస్తున్న వ్యాపారస్తులకు ధన్యవాదాలు...

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఠాగూర్**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 29/అక్షరం న్యూస్:

అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్డు వెడల్పులో సహకరిస్తున్న వ్యాపారస్తులకు ధన్యవాదములు తెలుపుతూ,నష్టం జరగకుండా చూస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు.శుక్రవారం లక్ష్మీ నగర్ లో రోడ్డు వెడల్పు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రతి ఒక్క సింగరేణి క్వార్టర్ తిరుగుతూ అదేవిధంగా రోడ్డుపై షాప్స్ పెట్టుకొని జీవిస్తున్న ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని వారికి ధైర్యాన్నిస్తూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్స్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి చేరికను వ్యతిరేకిస్తున్న ఘనపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) మార్చి 29 : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి చేరికను వ్యతిరేకిస్తూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సింగాపూరం ఇందిర ఆధ్వర్యంలో శుక్రవారం దీపా దాస్ మున్షీతో సమావేశం అయ్యి వాస్తవ పరిస్థితితులను వివరించడం జరిగింది. అనంతరం ఇందిరా మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి కడియం శ్రీహరి వల్ల ఏ విధంగా ఇబ్బందులు పెట్టడం జరిగిందో తెలియచేయడం జరిగింది. రానున్న రోజుల్లో వేలాది మంది కార్యకర్తలతో బారి సభ నిర్వహించి పార్టీ నాయకులు కార్యకర్తలు ఏ విధంగా వ్యతికిరేస్తున్నారో అధిష్ఠానం కి తెలిసే విధంగా సభ నిర్వహిస్తాం అని కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా కంటికి రెప్ప లాగ కపాడుకుంట అని వారికి అండగా నేను ఉంట అని ఈ సమావేశంలో ఇందిర కార్యకర్తలకు భరోసా ఇచ్చారు కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నేడు బి.ఆర్.ఎస్ కార్యకర్తల సమావేశం



జనగామ జిల్లా / రఘునాథపల్లి( అక్షరం న్యూస్) మార్చి 29 :రఘునాథపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు సమావేశం నేడు( శనివారం) ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు ఈ కార్యకర్తల సమావేశానికి జడ్పిటిసి, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ యూత్ అధ్యక్షులు, మండల అనుబంధ కమిటీ అధ్యక్షులు, మండల మహిళా నాయకురాలు, సీనియర్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనాలని వారాల రమేష్ కోరారు

# అమ్మ పాలెంలో ఇఫ్తార్ విందు...

**ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి**

ఖమ్మం/ తల్లాడ మార్చి 29 (అక్షరంన్యూస్)



కొణిజర్ల : కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలో నిర్వహించిన శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. ముస్లిం మైనారిటీ పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంపుడి రోశయ్య, పొట్లపల్లి శేషగిరిరావు, రాయల పుల్లయ్య, షేక్ గాలిబ్ పాషా, గుండ్ల కోటేశ్వరరావు, షేక్ రంజాన్, కొనకంచి మోషే,పొట్లపల్లి హుస్సేన్, షేక్ పాషా, సలీమ్, మౌలానా, మత పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసమే నిలుస్తాం



**బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు**

కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 29 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు మాట్లాడుతూ .....బీఆర్ఎస్ పార్టీలో అనేక పదవులు అనుభవించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారితో బీఆర్ఎస్ పార్టీకి నష్టమేమీ ఉండదని, పార్టీలో ఉన్న చెత్తను తొలగించడం కోసం తమ పార్టీ అదినేత కేసిఆరే గేట్లు తీసాడని, దీంతో పార్టీ క్లీన్ అయి వచ్చే ఎన్నికల వరకు బిఆర్ఎస్ మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుండి వచ్చి ఇన్నిరోజులు పార్టీలో ఉంటూ కెసిఆర్ అంత గొప్పవాడు లేడని పొగిడి మంచి మంచి పదవులు పొందిన కేశవరావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ఆరూరి రమేష్ అనే నాయకులు మాత్రమే పార్టీని వీడి వెళ్ళారే తప్ప వీరితో ఏ ఒక్క నాయకుడు గానీ, కార్యకర్త గాని పార్టీని వీడలేదని కావున వారి అవకాశాన్ని కాంగ్రెస్,బిజేపి పార్టీలు గుర్తించాలన్నారు.వారు వెళ్ళిపోయినంత మాత్రానా బిఆర్ఎస్ కు నష్టం లేదని, కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీని పెట్టినపుడు ఒక్కడేనని ఇప్పుడు చాలామంది నాయకులు, కార్యకర్తలు కేసిఆర్ వెంట ఉన్నారని,పార్టీ స్థాపించినప్పుడు ఎంత దృడ సంకల్పంతో ఉన్నాడో, ఇప్పటికి అదే దృడ సంకల్పంతో ఉన్నాడని ఆయన వెంట బలమైన నాయకులు కార్యకర్తలు ఉన్నారని అన్నారు. ఈ రోజున తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీనీ ఓడించినా మా గళం,మా మాట 39మంది ఎమ్మెల్యేల రూపంలో ఒక బలమైన ప్రతిపక్ష నాయకులుగా ఉన్నామని, జరుగబోయే ఎంపి ఎలక్షన్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు పరుచడంలో కీలకమైన పాత్ర పోషిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడ ఉన్నా తమ పార్టీ శ్రేణులు వెంటాడుతరని, పార్టీ వీడుతున్న వారిని చూసి ఆందోళన చెందవద్దని పార్టీ శ్రేణులకు ధైర్యాన్ని ఇచ్చారు.రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ లో మిగిలేది నిజమైన నిఖార్సయిన కేసిఆర్ వాదులేనని,వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జెట్పిటిసి తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ లు రామంచ గోపాల్ రెడ్డి, యాదగిరి, నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, వెంకట స్వామి,వంశీ,పాషా , శంకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో టిడిపి42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 29/అక్షరం న్యూస్:
రామగుండం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎన్ టీ ఆర్, చిత్రపటానికి పూలమాల వేసి కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కంది చంద్రయ్య, నా రెడ్డి స్వరాజ్యం, కూసి నర్మదా,ముదిగంటి దామోదర్ రెడ్డి,బేక్కం వీరేందర్, చిటికెల రాజలింగు, పెగడపల్లి రాజనర్సు, కంది చందు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల/ మార్చి -29 (అక్షరం న్యూస్):
సిరిసిల్ల నియోజకవర్గ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కేంద్రంగా బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు పార్టీకి అంకురార్పణ చేశారన్నారు. బీసి,యస్సీ,యస్టీ లకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు అన్నగారు పెట్టిన పార్టీ నేటికీ బడుగు బలహీన వర్గాల మదిలో చెరగని ముద్ర వేసిందన్నారు. పేదవాడు అర్ధకలితో అలమటిస్తున్న తరుణంలో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదవారి ఆకలి తీర్చారన్నారు.సగం ధరకే జనతా వస్త్రాలు,అందరికీ పక్కా ఇళ్ల నిర్మాణం తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్, టీ,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి,ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాజయ్య, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదేప్ లక్ష్మీ నారాయణ, కోనరావుపేట జడ్పీటిసి అభ్యర్థి మోతె బాలవ్వ,పట్టణ కోశాధికారి మోతె స్నేహారెడ్డి,పంజా బాలరాజు,మిద్దె ప్రకాష్,జెట్టి కొమురయ్య,గుజ్జె అశోక్,పండుగ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు కు శుభాకాంక్షలు తెలిపిన..బీసీ సంఘం నాయకులు



ఖమ్మం/ తల్లాడ మార్చి 29 (అక్షరంన్యూస్)
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ “బీసీ మహా పాదయాత్ర”లో
పాల్గొన్న ప్రముఖులు కలిశారు.తమ యాత్రకు సంపూర్ణ తోడ్పాటు అందించినందుకు గాను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా “తెలంగాణ బహుజన సభ”అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు,”హిందూ బీసీ మహాసభ”అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్,”తెలంగాణ బీసీ సంక్షేమ సమితి”అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ల ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులు ఎంపీ రవిచంద్రను పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. పురుషోత్తం, సిద్ధేశ్వర్, నరేందర్ ల నేతృత్వంలో 20రోజుల పాటు 400కిలోమీటర్ల పాటు పాదయాత్ర కొనసాగి ఇటీవల ముగిసిన విషయం తెలిసిందే.చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న ఉద్యమానికి, పాదయాత్రకు సంపూర్ణ సహకారం అందించినందుకు గాను ఎంపీ రవిచంద్రను బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసంలో శుక్రవారం వారు కలిసి కృతజ్ఞతలు తెలిపారు, ధన్యవాదాలు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజును కలిసిన వారిలో హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పర్వతం సతీష్ కుమార్, ప్రముఖులు ఆవుల రామారావు,అరుణ,మల్లయ్య, వెంకటస్వామి,సంజీవ,శ్రీహరి తదితరులు ఉన్నారు.

## 40 సంవత్సరాలు ఉద్యోగం చేసి రిటైర్ అయిన కార్మిక కుటుంబాల అపూర్వ సమ్మేళనం

**ఎక్కడెక్కడో ఉన్నవారందరూ ఒక చోట చేరి ఆనందాలు పంచుకున్నారు.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 29/అక్షరం న్యూస్:
పూర్వ విద్యార్తుల అపూర్వ సమ్మేళనం అంటూ ఒక బ్యాచ్ కు చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థులు కలుసుకోవడం,మనం వినడం..పత్రికల్లో చూడడం సహజం.కానీ దాదాపు 30-40 సంవత్సరాలపాటు ఉద్యోగం చేసి, రిటైరయి, ఎక్కడెక్కడో భార్యా పిల్లలు, మనవలు, మనవరాళ్ళతో ఉన్న వాళ్ళు కొన్ని సంవత్సరాల తరువాత కలుసుకోవాలనుకోవడం.. కలుసుకోవడం..అపూర్వమనే చెప్పుకోవాలి. ఆ అపూర్వాన్నే అనుభూతించారు గోదావరిఖనికి చెందిన పూర్వ సింగరేణి బొగ్గు గని కార్మికులు. సింగరేణి ఆర్జీ-1 11ఇంక్లైన్, 11ఏ ఇంక్లైన్, 7, 7ఎల్ఈపీ ఇంక్లైన్ లో మైనింగ్ స్టాఫ్ లో పనిచేసి రిటైరైన సింగరేణి ఉద్యోగులు శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కలుసుకున్నారు. తామెక్కడుంటున్నామో.. ఏం చేస్తున్నామో..కుటుంబ సభ్యుల వివరాలను షేర్ చేసుకున్నారు. వయసనేది శరీరానికి ఒక నెంబర్ మాత్రమేగానీ, మనసుకు, ఉత్సాహానికి కాదన్నారు. ఆటపాటలతో ఆనందంగా, ఉత్సాహంగా గడిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎండి హుస్సేన్, మోహన్ రెడ్డి, టి.రాజన్న, నర్సింగ రావు, ఎరుకల రాజయ్య, కే.సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, రాజ్ గోపాల్ రెడ్డి, జనార్ధన్, సత్తయ్య, మల్లేష్, రాజయ్య తదితరులు పాల్గొనగా సింగరేణి విశ్రాంత ఉద్యోగి మేజిక్ హరి ప్రదర్శించిన ఇంద్రజాలం ఆకట్టుకొంది. ఇంకా ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మేజిక్ రాజా, పారుపెల్లి రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన రమేష్ కు సన్మానం



ఓదెల/ పెద్దపల్లి మార్చి 29(అక్షరం న్యూస్) ఓదెల భ్రమరాంబ మల్లికార్జున ఆలయ ధర్మకర్తగా బత్తుల రమేష్ ను పెద్దపెల్లి పట్టణ పద్మశాలి అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా బత్తుల రమేష్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్తలు. డాక్టర్ కనికిరెడ్డి సతీష్ చింతం మొగిలి చింతం వెంకటస్వామి మరియు జాతీయ చేనేత ఐక్యవేదిక వర్కింగ్ అధ్యక్షుడు కోమటిపల్లి సదానందం పాల్గొన్నారు

## పలు శుభకార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి..



ఖమ్మం/ తల్లాడ మార్చి 29 (అక్షరంన్యూస్)
ఖమ్మం :ఖమ్మం నియోజక వర్గ పరిధిలో శుక్రవారం జరిగిన పలు శు భకార్యక్రమాలకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఖమ్మం అర్బన్ బల్లేపల్లిలో మద్దిన్ని జీవన్ కుమార్ నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. రఘునాథపాలెం మండలం పుతానితండాలో జరిగిన బానోత్ శంకర్ నాయక్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను కానుకగా అందించి, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని దీవించారు.

## చివరి రెండు రోజులలో ఇంటి పన్నులు చెల్లించి 100 శాతం వసూలుకు సహకరించాలి




మునిసిపల్ కమిషనర్ సి సత్య బాబు

గద్వాల జిల్లా/ఆయిజ మండలం/మార్చి29/అక్షరం న్యూస్:-మండలం పరిధిలో
ఇంటిపన్ను చెల్లింపునకు ఇక రెండు రోజులే గడువు,వసూలు లో రాష్ట్రం లోనే ఎనిమిదవ స్థానం తో ముందంజ. అయిజ మునిసిపాలిటీ ఇంటి పన్నుల చెల్లింపుకు ఈ నెల 31 వ తేదీ తో గడువు ముగుస్తుందని,గడువులోగా అందరూ ఇంటి పన్నులు చెల్లించాలని మునిసిపల్ కమిషనర్ సత్య బాబు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరం కు సంబందించిన ఇంటి పన్నులు చెల్లింపునకు ఈ ఆదివారం అర్ధరాత్రి తో గడువు ముగుస్తుందని, ఆలోగా అందరూ ఇంటి పన్నులు చెల్లించి మునిసిపాలిటి అభివృద్ధి కి సహకరించాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022-2023 ఆర్థిక సంవత్సరం వరకు ఇంటి పన్నుల పెనాల్టీ పై 90 శాతం రాయితీ ప్రకటించిన విషయం తెలిసిందే అని,ఇట్టి రాయితీ తో పన్నులు చెల్లించేందుకు కూడా ఈ నెల 31వ తేదీ తో ముగుస్తుందని,ఇట్టి విషయమును గమనించి పట్టణ ప్రజలు వెంటనే మీయొక్క ఇంటి పన్నులు చెల్లించి రాయితీ నీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక పన్నుల వసూలు లో ఆయిజ మునిసిపాలిటి రాష్ట్రం లోని అన్ని మునిసిపాలిటి లలో 85 శాతం తో ముందంజ లో ఉందని,ఈ సంవత్సరం 100శాతం పన్నులు వసూలు చేస్తామని కమిషనర్ తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్న ఎం.బి.సంఘం





గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి29/అక్షరం న్యూస్:-మండల పరిధిలోగద్వాల జిల్లా అయిజ పట్టణంలో మెనోనైట్ బ్రదర్ చర్చిలో సంఘ పెద్దల ఆధ్వర్యంలో చర్చి ఫాదర్ రెవరెండ్ సీమోను అధ్యక్షతన భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ను నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు చివరిసారిగా సిలువపై పలికిన ఏడు మాటలను ఒక్కొక్కరు ఒక్క మాటను ఏడుగురు వ్యక్తులు ఏడు మాటలుగా ప్రజలకు వివరించారు ప్రజల పాపముల నిమిత్తమై ఆయన చిత్రహింసలపడి సిలువపై మరణించాడు ఆయన రక్తము చిందించబడి మన పాపములు రక్తంలో కడగబడ్డాయి అందువల్ల పరిశు ద్ధులుగా మారామని తెలిపారు. అనంతరం రెవరెండ్ పాస్టర్ సీమోను మాట్లాడుతూ మన పాపముల నిమిత్తమై ఏసు క్రీస్తు ప్రభువు ఎన్నో శ్రమలు అనుభవించి మనలను పవిత్రులుగా చేశాడు కాబట్టి ఆయనను అనుసరించి క్రీస్తును పోలిన వారమై ఎలాంటి పాపం చేయకుండా భక్తి గా ఉండాలని పేర్కొన్నారు అనంతరం 40 రోజులుగా ఉపవాసం ఉండి ఈరోజు ఉపవాసాన్ని చివరి రోజుగా పరిగణించడంతో భక్తులకు ద్రాక్ష పళ్ళు, అరటి పళ్ళు, నిమ్మరసాన్ని అందించారు.ఈ కార్యక్రమంలోసంత పెద్దలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సెక్రెడ్ హార్ట్ చర్చిలో ఏసుప్రభు వేషధారణతో గుడ్ ఫ్రైడే వేడుకలు



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 29/అక్షరం న్యూస్:
గోదావరిఖని సెక్రెడ్ హార్ట్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని అలనాడు యేసు ప్రభువు పొందిన శిలువ పాటులను స్మరించుకుంటూ సెక్రెడ్ హార్ట్ చర్చి నందు యేసు పొందిన శ్రమలను స్వరింపచేస్తూ ఏసుప్రభు వేషధారణతో నాటకం రూపంలో సమస్త క్రైస్తవులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రెడ్ హార్ట్ చర్చి విచారణ గురువు రేవ రివరెండ్ ఫాదర్ గాలి రాయప్ప రెడ్డి,సేంట్ కేర్ పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ డొనీమిక్, రెవరెండ్ ఫాదర్ రాజశేఖర్,పాల్గొని దేవుని వాక్యముల ను తెలియజేశారు.శిలువ ర్యాలీ చర్చి సమీపంలో నిర్వహించారు.ఈ ర్యాలీలో గోదావరిఖని లార్డనగర్ ఎన్ టి పి సి 8 ఇంక్లైన్ కాలనీ రామగుండం నుండి అధిక సంఖ్యలో క్రైస్తవ ప్రజలు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు గాలి ప్రిన్సెస్, ఎం జోజి,ఎం.గ్రాజ్వియర్,కే ప్రభుదాస్,హరి ప్రసాద్, ఉదయ్ కిరణ్,విద్యాసాగర్,జాన్,అనురాజ్,డి శ్రీనివాస్ తెరిస్సా, జ్యోతివాణి,ర్యాలీలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని దేవుని కృపావరములు పొందారు.

## జమాల్ భాయ్ కి ఘనంగా సన్మానం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 29 :
జనగామ పట్టణంలోని జామియా మజీద్ లో శుక్రవారం నమాజ్ అనంతరం సౌదీ అరేబియా, మక్కా మదీనా, మునవారా,ఉంరా పోయి వచ్చిన మొహాద్ జమాల్ షరీఫ్ అడ్వకేట్ , వైస్ చైర్మన్ టీపీసీసీ, రఫీ మెటీన్ అడ్వకేట్ , అబ్దుల్,మన్నాను రాజి కి పూలమాలతో సన్మానం ఘనంగా జరిపారు ఈ సందర్భంగా జమాల్ శరీఫ్ మాట్లాడుతూ అల్లాహీ రంజాన్ ఉంరాఉమ్ పోయె పుణ్యం కలిగినది, రంజాన్ నెల చాల గొప్ప పవిత్ర మైన నెల ఈ నెలలో ముస్లిం అల్లాహ్ కు చాల ప్రార్ధన చెస్తారు. రంజాన్ మక్కా మదీనా పోవడం చాల గొప్పది, ప్రతి ఒక్కరు అల్లాహ్ ఇంటికి మక్కాకు పోవలని ముస్లింలకు కోరారు, అందరి దీవెనలతో తో పోయి వచ్చినాను ముస్లిం లకు చాల పవిత్రమైన స్థలం మక్కా అని తెలిపారు, కార్యక్రమంలోమౌలానా షకీర్, మొహమ్మద్ ముజీబ్ ఉర్ రెహమాన్, ఎండి సలీమ్‌బీఇజాజ్, అనుర్ , అబ్దుల్ రెహమాన్ షకీల్, సయ్యదు జహంగీర్, మొహియుద్దీన్, సయ్యద్ ఖుర్రామ్, ఇక్బాల్, అజారుద్దీన్, సల్మాన్, అమ్జాద్, తదితరులు పాల్గొన్నారు

## తిరుపతమ్మ మొక్కు చెల్లించుకున్న పొంగులేటి అభిమాని



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 29 /అక్షరం న్యూస్ :/

గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గెలుపుని కోరుతూ గుదిమళ్ల గ్రామానికి చెందిన రానేరు మురళి అనే అభిమాని తిరుపతమ్మ తల్లి, గోపయ్య స్వామికి ప్రభలు ఏర్పాటు చేస్తానని మొక్కుకున్నాడు. ఈ సందర్భంగా ఆ మొక్కును శుక్రవారం తీర్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతోనే పొంగులేటి ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి అయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర అశోక్ నాయక్ కొప్పుల చంద్రశేఖర్ రానేరు యాదగిరి, సూదగాని ఉపేందర్, గునిగంటి రమేష్ కర్లపుడి భద్రకాళి సైదులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పేరం భరత్, యాదగిరి శ్రీనాథ్ వేముల రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెన్న రాజు..

హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 29(అక్షరం న్యూస్ )



జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెన్న రాజు ఎన్నికయ్యారు. జాతి ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేసి అంబేద్కర్, పూలే, బుద్దుని బోధనల బావజాలం వ్యాప్తిని ప్రచారం చేస్తున్నందుకు గాను సిద్దిపేట జిల్లా అధ్యక్షుడి స్థానము నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ మరింత బాధ్యతలను అప్పగించారు. గతంలో లాగానే అందరి సహాయ సహకారాలు తీసుకుంటూ దళిత గిరిజన బహుజనుల అభివృద్ధి కోసం మరింత పాటుపడతానని ఈ సందర్భంగా వెన్న రాజు తెలియజేశారు.

## పన్ను చెల్లింపుకు రెండు రోజులే గడువు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 29/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను చెల్లించేందుకు రెండు రోజులు గడువు మాత్రమే ఉందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 42 కోట్లు ఆస్తి పన్ను వసూలు చేయగా ఈ సంవత్సరం 46 కోట్లకు పైగా ఆస్థి పన్ను వసూలు చేయడం జరిగిందన్నారు. రెండు రోజులు పన్ను చెల్లించడానికి గడువు ఉందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోని పన్ను చెల్లించి మినహాయింపు పొందాలని సూచించారు.

## మున్సిపల్ కార్మికులపై దాడి చేసిన వారి కఠినంగా శిక్షించాలి - వనంపల్లి జైపాల్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 29/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మున్సిపల్ కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్సిపల్ రంగం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ సులేమాన్ నగర్ డివిజన్ పరిధిలో ప్రధాన రహదారిపై పిల్లర్ నెంబర్ 207 దగ్గర ఫుట్‌పాత్ పై అక్రమంగా కొందరు వ్యక్తులు వ్యాపారం చేస్తున్నారని, వాటిని తొలగించాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ఆన్లైన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ బండి మీద నిర్వహించే కార్మికులకు తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అక్కడకు వెళ్లి మున్సిపల్ కార్మికులు కొబ్బరి బొండాలను ఎన్ఫోర్స్మెంటు బండిలో వేస్తుంటే ఫుట్ పాత్ పై మీద వ్యాపారం చేస్తే ముగ్గురు వ్యక్తులు వచ్చి మున్సిపల్ కార్మికులపై రాళ్లతో, కట్టెలతో, కొబ్బరి బోండాలను తీసుకొని దాడి చేయడం జరిగిందన్నారు. దాడి చేసిన వారిపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాడి చేసిన వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు. ఇలాంటి దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఏఐటీయూసీ మున్సిపల్ రంగం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మరి దారుణమని, కార్మికుల పై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పై అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం కార్మికులపై ఉన్న ప్రేమ ఎంతో అర్థమవుతుందని మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు కిందిస్థాయి సిబ్బందికి పనులు చెప్పడం ఒకటే కాదు వారిపై దాడులు జరిగితే అదే విధంగా స్పందించాలని అన్నారు. అధికారులు స్పందించకుంటే మున్సిపల్ కార్మికులతో ఆందోళన కార్యక్రమం, డైరీ ఫారం చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# 12 కోట్లతో నూతన భవనం ఎందుకు.?

- ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ప్రయత్నిస్తే పరువు నష్ట ధాబా వేస్తారా.?
- బి జె ఎం సి అభివృద్ధి జరగలేదు.
- కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని అన్యక్రాంతం కానివ్వము
- జగదీశ్వర్ గౌడ్ అన్నదమ్ములకు చెందిన నాలుగు ఎకరం 39 గుంటల స్థలం అమ్మిన తర్వాత మళ్ళీ స్థలం ఎక్కడిది అని ప్రశ్నించారు.



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 29/ అక్షరం న్యూస్ : గత నాలుగు సంవత్సరాలుగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధిలో వెనుకబడిందని ప్రేమ్ గౌడ్ అన్నారు. శుక్రవారం డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ల తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి బండ్లగూడ జాగీర్ అభివృద్ధి లో కుంటుపడింది అని ఆరోపించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనం కోసం సర్వే నెంబర్ 180లో ప్రభుత్వం భూమి రెండు ఎకరాల 7గుంటల స్థలం కేటాయించింది. 1800 గజాల స్థలం లో కార్పొరేషన్ భవనం నిర్మాణం చేశారు. కార్పొరేషన్ కి చెందిన ప్రభుత్వ భూమిలో జగదీశ్వర్ గౌడ్ కడీలు ఎలా పాతూతారు అన్ని మాజీ మేయర్, మున్సిపల్ అధికారులు ఎందుకు ప్రశ్నించడం లేదు అన్నారు. సోమవారం వరకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయక పోతే మంగళవారం రోజు ధర్నా కు దిగుతాం అన్నారు. మాజీ మేయర్ మహేందర్ గౌడ్ అధికారం అడ్డుపెట్టుకొని ప్రభుత్వ స్థలాలను పార్కులను కబ్జా చేశారని ఆరోపించారు. మాజీ మేయర్ మహేంద్ర గౌడ్ కార్పొరేషన్ అభివృద్ధి చేయలేదన్నారు. ఈ తొమ్మిది నెలల్లో అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తామని హితువు పలికారు. నాలుగు సంవత్సరాల నుంచి బండ్లగూడలో అనేక సమస్యలు తలెత్తాయని ఇప్పుడు మాత్రం బండ్లగూడలో ఎటువంటి సమస్యలు వచ్చినా పరిష్కారం చేస్తామని అన్నారు. పిఎన్టి కాలనీలో 3000 గజాల పార్క్ అన్యకాంత్రం అయితుంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఫెన్సింగ్ ఏర్పాటు చేపియడం జరిగింది అన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నా వాటిని ఎవరైనా అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడితే వాటిని తొలగిస్తామని అన్నారు. ప్రభుత్వ భూమి, పార్కులను కొంతమంది కబ్జా చేశారు. అన్ని వాటిని పరిరక్షించి అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి ప్రజలు ఉపయోగించుకునే విధంగా హాస్పటల్ ,కళాశాల, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్ , శ్రీనాథ్ రెడ్డి, ముద్దం రాము, భూపాల్ గౌడ్, అబ్దుల్లా, రవీందర్, ప్రశాంత్, నాయకులు నరేందర్, రాజిరెడ్డి, టింకు రెడ్డి, సంగారెడ్డి, కాజా, తదితరులు పాల్గొన్నారు.

# వరుస సినిమాలతో బిజీగా సూర్య

మార్చి 29/ అక్షరం న్యూస్ :

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ప్రస్తుతం శివ దర్శకత్వంలో కంగువ సినిమా చేస్తుండగా.. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా మరోవైపు ఆకాశం నీ హద్దురా ఫేమ్ సుధా కొంగరతో సూర్య43కి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. దీనికి సంబంధించిన అప్‌డేట్ రావాల్సి ఉంది. కాగా ఈ రెండు ప్రాజెక్టులు లైన్‌లో ఉండగానే తమిళ సూపర్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు తో సూర్య 44 సినిమా చేసేందుకు ఓకే చెప్పాడు సూర్య. తాజాగా ఈ ఇంట్రెస్టింగ్ సినిమాకు సంబంధించిన కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ఈ మూవీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అశోక్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు తక్కువ సమయంలోనే ఒకే అయింది. ఈ మూవీ షూటింగ్ త్వరలోనే షురూ కానుంది. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను కార్తీక్ సుబ్బరాజు ÷నైల్ చేస్తారని చెప్పారు. అంతేకాదు తాజా టాక్ ప్రకారం సూర్య 44 మల్టీస్టారర్‌గా వచ్చే అవకాశాలున్నాయి. సినిమా స్లాట్‌ను కార్తీక్ సుబ్బరాజు ఇప్పటికే సిద్ధం చేశాడట. ఈ చిత్రాన్ని 2025 పొంగళ్ కానుకగా విడుదల చేసేందుకు ఎ÷–లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. సూర్య 44 ఏ జోనర్‌లో రాబోతుందనే దానిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుందని సమాచారం. సూర్య44 సినిమాను సూర్య హోంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నట్టు సమాచారం. మరోవైపు ఇప్పటికే లాంఛ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. సూర్య, బాబీడియోల్ పోటీ పడి మరీ తమలోని కొత్త యాంగిల్‌ను పరిచయం చేయబోతున్నట్టు గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.



## ప్రతినిధి-2 గా వస్తోన్న నారా రోహిత్



మార్చి 29/ అక్షరం న్యూస్ :

దాదాపు ఆర పుష్కరం తర్వాత నారా రోహిత్ నటిస్తున్న చిత్రం ప్రతినిధి 2 . 2014లో విడుదలై ఓ కల్ట్ చిత్రంగా పేరు దక్కించుకున్న ప్రతినిధి సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెకక్కుతోండగా ప్రముఖ జర్నలిస్టు మూర్తి ఈ చిత్రానికి దర్శకత్వం వహించడం విశేషం. తాజాగా ఈ చిత్రం టీజర్‌ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు. అప్పటి ప్రతినిధి సినిమా స్టైల్‌లోనే ఈ సినిమా కూడా ఆద్యంతం ఔట్ అండ్ ఔట్ పొలిటికల్ థ్రిల్లర్ కథాంశంతోనే సమకాలీన రాజకీయాలపై సైటైర్లు వేస్తూ సాగనుంది.సినిమాలో దాదాపు అంతా సచిన్ ఖేడేకర్, జిష్ణు సేన్‌గుప్తా, రఘుబాబు, పృథ్వీ, అజయ్ ఘోష్, శ్రీకాంత్ అయ్యంగార్ వంటి పేరున్న నటులు నటిస్తుండడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెంచేస్తున్నాయి. మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు. ముఖ్యంగా.. సినిమాలోని జనం కోసం బతికితే చచ్చాక కూడా బతికే ఉంటాం, ఓటు వేయండి.. లేదంటే ఈ దేశం వదిలి వెళ్ళిపోండి.. అది.. కుదరకపోతే చచ్చిపోండి.! వంటి డైలాగ్స్ అలోచింపజేసే విధంగా ఉండగా సోషల్ మీడియాలో పెద్ద రచ్చే చేస్తున్నాయి. ఈ చిత్రం కూడా అప్పటి ప్రతినిధి సినిమాకు ఏ మాత్రం తగ్గకుండా ప్రతినిధి 2 ఉంటుందని ఈ టీజర్ చూస్తేనే తెలిసిపోతుంది. టీజర్ విడుదల చేసిన కాసేపట్లోనే యూట్యూబ్‌లో,సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. సరిగ్గా ఏపీ ఎన్నికల సమయానికి దింపారని ఈ సమయంలో ఇలాంటి చిత్రం చాలా అవసరమంటూ చాలా మంది కితాబులిస్తున్నారు. సినిమా ఏప్రిల్‌లో విడుదల కానుంది. మీరు ఇంతవరకు టీజర్ చూడలేదా ఇప్పుడే చూసేయండి మరి.. ఇంకా ఆలస్యమెందుకు.

# హార్దిక్‌కు ఉద్వాసన!

### రోహిత్‌ను కాదని ముంబై కెప్టెన్‌గా తెరపైకి కొత్త పేరు!

ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ గా నిలిచిన ముంబై ఇండియన్స్ కు ఈ సీజన్ లో ఏదీ కలిసి రావడం లేదు. ఓ వైపు వరుస ఓటములు, మరోవైపు కెప్టెన్సీ సమస్యలు ఆ జట్టు ఆటతీరుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో ముంబై జట్టు ప్రదర్శన అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. ఆ మ్యాచ్ లో ముంబై బౌలర్లను చితక బాదుతూ ఎస్ఆర్‌హెచ్ ఏకంగా 277 పరుగుల రికార్డు స్కోర్ చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక స్కోరు ఇదే. జస్ ప్రీత్ బుమ్రా, కోయెట్జీ, పీయుష్ చావ్లా, హార్దిక్ వంటి స్టార్ బౌలర్ల ఉన్న ముంబై ఇలాంటి చెత్త రికార్డును మూటగట్టుకోవడం ఆ జట్టు ఫ్యాన్స్ ను తీవ్రంగా నిరాశపర్చింది. అదే సమయంలో కెప్టెన్ గా హార్దిక్ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలను ముంబై ఓటమికి కారణంగా చూపిస్తున్నారు. బుమ్రా వంటి స్టార్ బౌలర్ ను కాదని హార్దిక్ మొదటి ఓవర్ లో బంతి తీసుకోవడం సరికాదంటూ మాజీ క్రికెటర్లు మండి పడుతున్నారు. దీంతో పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పించాలంటూ డిమాండ్లు వస్తున్నాయి. మళ్లీ రోహిత్ శర్మకే పగ్గాలు అప్పజెప్పాలంటూ విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి. మరోవైపు వరుస ఓటముల కారణంగా హార్దిక్ పాండ్యాపై ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీ కూడా గుర్రుగా ఉన్నట్లు వస్తున్నాయి. కెప్టెన్సీ విషయంలో పునరాలోచిస్తున్నట్లు సమాచారం. పాండ్యా స్థానంలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రాకు ముంబై సారత్య బాధ్యతలు కట్ట బెట్టే యోచనలో ఫ్రాంఛైజీ యాజమాన్యం భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి రాబోయే రోజుల్లో ముంబై ఇండియన్స్ టీమ్ లో ఎలంటి మార్పులు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి. కాగా తదుపరి మ్యాచ్ లో ఏప్రిల్ 1న వాంఖడే స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్, ఏప్రిల్ 7న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ముంబై తలపడనుంది.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం

**మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు 14 రోజుల రిమాండ్**

హైదరాబాద్,మార్చి29 (అక్షరం న్యూస్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే కొందరు అధికారులను అరెస్ట్ చేయగా.. తాజాగా అరెస్టైన మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా, ఉద్యోగ విరమణ తర్వాత అక్కడే ఓఎస్డీగా సుదీర్ఘకాలం పనిచేసిన రాధాకిషన్ రావును ఫోన్ ట్యాపింగ్ కేసులో అదుపులోకి తీసకోగా.. ఆయనను కొంపల్లిలోని న్యాయమూర్తి నివాసంలో ప్రవేశపెట్టారు. ఆయనకు 14రోజుల రిమాండ్‌ను న్యాయమూర్తి విధించారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లో పని చేసిన సమయంలో సస్పెండ్‌కు గురైన డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావు ఇచ్చిన సమాచారం ఆధారంగా రాధాకిషన్‌రావు బృందం అనధికారికంగా ఫోన్లు ట్యాప్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి బంజారాహిల్స్ స్టేషన్‌లో రాధాకిషన్‌రావును విచారించిన దర్యాప్తు బృందం శుక్రవారం ఆయనను అరెస్ట్ చూపించింది. దీంతో గాంధీ ఆసుప్రతిలో వైద్య పరీక్షల అనంతరం న్యాయమూర్తి ముందు ఆయనను పోలీసులు ప్రవేశ పెట్టారు. జడ్జి రిమాండ్ విధించడంతో రాధాకిషన్‌రావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న అరెస్ట్ కాగా.. వారిద్దరు ప్రస్తుతం పోలీసు కస్టడీలో ఉన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా వారిద్దరికి ఏప్రిల్ 2వరకు కోర్టు పోలీస్ కస్టడీకి అప్పగించింది. ఈ కేసులో కీలకంగా ఉన్న మరో నిందితుడు ప్రణీత్‌రావును కస్టడీకి ఇచ్చేందుకు మాత్రం కోర్టు నిరాకరించింది.

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

**కెటిఆర్‌పై హన్మకొండలో కాంగ్రెస్ నేతల కేసు**

హనుమకొండ,మార్చి29 అక్షరం న్యూస్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై పిసిసి నాయకుడు బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో

పలువురు కాంగ్రెస్ నాయకులు హనుమకొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి రూ. 2,500 కోట్లను కాంట్రాక్టర్లు, బిల్డర్ల వద్ద వసూలు చేసి ఢిల్లీకి పంపించారని కెటిఆర్ తప్పుడు ఆరోపణలు చేశారని, లోక్‌సభ ఎన్నికల తర్వాత బిజెపి లోకి వెళతారని అబద్దాలు చెప్పి సిఎం స్థాయిని తగ్గించేలా మాట్లాడారని, తద్వారా ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళుతున్నాయంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. కెటిఆర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో హనుమకొండ పోలీసులు కెటిఆర్‌పై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి హైదరాబాద్ బంజారాహిల్స్‌కు కేసును బదిలీ చేశారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో సుమోటో కేసు పెట్టాలి

- **కెటిఆర్ స్వయంగా ట్యాపింగ్ ఒప్పుకున్నాడు**
- **సినిమా హాళ్లల్లో ఇష్టారీతిన రేట్లు పెంచితే ఊరుకోం**
- **మంత్రి కోమటిరెడ్డి హెచ్చరికలు**

హైదరాబాద్,మార్చి29(అక్షరం న్యూస్

:ఫోన్ ట్యాపింగ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా కెటిఆర్‌ను సుమోటోగగా కేసు పెట్టి అరెస్ట్ చేయాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేటీఆరే ఒప్పుకున్నారన్నారు. ఇద్దరి ముగ్గురి ట్యాపింగ్‌పై వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని కేసు బుక్ చేయాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై కేసు ప్రూవ్ అయితే కేటీఆర్‌కు పదేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్స్ కూడా ట్యాపింగ్ చేశారని తెలిసిందన్నారు. కాశీం రజ్వీ కంటే గొప్పోల్లు కేసీఆర్ వద్ద ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్లని కోమటిరెడ్డి అన్నారు. త్వరలో సినిమా థియేటర్లపై దాడులు జరుగుతాయని కోమటిరెడ్డి తెలిపారు. ఇష్టం వచ్చినట్లు సినిమా హాల్లో రేట్లు పెంచి వసూలు చేస్తున్నారన్నారు. మా డిపార్ట్‌మెంట్ టీంలు సినిమా హాళ్లపై నిఘా ఉంచాయన్నారు. తేడా వస్తే థియేటర్లను సీజ్ చేస్తామన్నారు. సినిమా ప్రమోషన్ల కు, క్లాపింగ్‌లకు తాను రానని ఇండ్రస్టీలో ఉన్న వారికీ చెప్పానన్నారు. ఎక్కువ బ్జడెట్ పేరుతో సినిమాలు తీసి టికెట్ రేట్లు పెంచాలి అంటే కష్టమన్నారు. దీని వల్ల చిన్న సినిమాను నమ్ముకున్న వాళ్లకు తీరని నష్టం జరుగు తోందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనకు ఇప్పటి వరకూ ఎలాంటి ఫిర్యాదులూ రాలేదన్నారు. తనకు ఫిర్యాదు చేస్తే అప్పుడు ఆలోచన చేస్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఇక పనిలో పనిగా.. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంపై కూడా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఎమ్మెల్యేగా రాజీనామా చేయకుండా ఎంపీకి పోటీ కష్టమేనని భావిస్తున్నట్టు తెలిపారు. ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి... ఇంకో పార్టీలో ఎంపీగా పోటీ అంటే లీగల్ సమస్యలు వస్తాయని అభిప్రాయ పడుతున్నట్టు పేర్కొన్నారు. కొత్త వాళ్ళకు టికెట్ ఇవ్వడం అంటే గెలిచే వాళ్లకు ఇస్తున్నారని తెలిపారు. అలాగని అది పాత వాళ్లకు అన్యాయం కాదన్నారు. వారికి తామంతా ఉన్నామన్నారు. హైదరాబాద్ లాంటి వీక్ ఉన్న స్థానాల్లో గెలిచే వాళ్ళకే టికెట్లు ఇస్తున్నారని కోమటిరెడ్డి తెలిపారు.

## టిడిపి అభ్యర్థుల తుది జాబితా ప్రకటన

**భీమిలి నుంచే గంటా పోటీ**

**చీపురుపల్లిలో బొత్సను ఎదుర్కోనున్న కళా**

అమరావతి,మార్చి29అక్షరం న్యూస్

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి గెలుపు గుర్రాలను బరిలోకి దింపుతోంది. ఇప్పటి వరకూ టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ప్రకటించగా.. తాజాగా పెండింగ్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థులతో తుది జాబితాను విడుదల చేసింది. ఇందులో ఇప్పటి వరకూ ఉన్న సీనియర్లు, నియోజకవర్గాల మార్పులు, చేర్పులు.. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను అభ్యర్థులుగా హైకమాండ్ ప్రకటించడం జరిగింది. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు భీమిలి నియోజకవర్గం కేటాయించారు. ఆయనను చీపురుపల్లి నుంచి బొత్స మీద పోటీ చేయించాలని చంద్రబాబు భావించారు. కానీ ఆయన అందుకు అంగీకిరంచలేదు. భీమిలీలో పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. ఆ మేరకు గంటాకు టీడీపీ అధినేత చాన్సిచ్చారు. చీపురుపల్లిలో బొత్స సత్యనారాయణపై పోటీకి ఏపీ టీడీపీ మాజీ అధ్యక్షుడు కళా వెంకట్రావును ఖరారు చేశారు. ఆయన నియోజకవర్గం ఎచ్చెర్ల బీజేపీ ఖాతాలోకి వెళ్లడంతో చీపురుపల్లి ఖరారు చేశారు.మొదట్నుంచీ సీనియర్ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును.. చీపురుపల్లి నుంచి పోటీ చేయించాలని టీడీపీ హైకమాండ్

ప్రయత్నించింది. అయితే.. భీమిలి నుంచే పోటీ చేస్తానని గంటా.. లేదు చీపురుపల్లి నుంచే పోటీచేయాలని చంద్రబాబు ఇలా సుమారు రెండు వారాలు పాటు పెద్ద ఎత్తునే చర్చలు జరిగాయి. దీంతో అభ్యర్థుల ప్రకటన పెండింగ్ పడుతూ వచ్చింది. అయితే.. చివరికి గంటా అనుకున్న, కోరుకున్న నియోజకవర్గం భీమిలీని చంద్రబాబు కేటాయించారు. ఇక గంటా కోసం అనుకున్న చీపురుపల్లి నుంచి కళా వెంకట్రావును అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. ఇక ఉమ్మడి కడప జిల్లాలో కీలక నియోజకవర్గమైన రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలోనూ పెద్ద తతంగమే జరిగింది. చివరికి సుగవాసి సుబ్రమణ్యంను ఈ నియోజకవర్గం నుంచి బరిలోకి దింపుతోంది టీడీపీ అధిష్టానం. కాస్త ఆలస్యమైనా అభ్యర్థుల విషయంలో మాత్రం టీడీపీ ఆచాతూచి అడుగులు వేసింది.

# కెకె, కడియం కుటుంబం దెబ్బతో నిస్పృహ

- **బిఆర్ఎస్‌కు గోడదెబ్బ..చెంపదెబ్బ**
- **ఇద్దరు సీనియర్లు పార్టీ వీడడంతో షాక్**
- **రాజకీయ బేహారులంటూ మండిపడ్డ కెటిఆర్**
- **కొత్తతరం నాయకత్వాన్ని తయారు చేస్తామని ప్రకటన**

హైదరాబాద్,మార్చి29 అక్షరం న్యూస్

అధికార పార్టీ విసురుతున్న వలలో బిఆర్ఎస్ చేపలు పడుతూనే ఉన్నాయి. దేశంలో ప్రస్తుతం ఇవే రాజకీయాలు నడుస్తున్నాయి. గతంలో కెసిఆర్ విసిరిన వలనే ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి విసురుతున్నారు. తాజాగా తెలంగాణ రాజకీయాలు అనూహ్య పరిణామాల దిశగా నడుస్తున్నాయి. ఎవరూ ఊహించని విధంగా కేశవరావు, అయన కుమార్తె మేయర్ విజయలక్ష్మి, మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు ఆయన కుమార్తె డాక్టర్ కావ్య కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. ఈ క్రమంలో ఇంతపెద్ద ధక్కా బిఆర్ఎస్‌కు తగులుతుందని ఎవరూ ఊహించి ఉండరు.

కాంగ్రెస్ ఆహ్వానం మేరకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరనున్నారు. తన కూతురు కావ్య సహా సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. వరంగల్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఇద్దరిలో ఒకరికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్‌లో కడియం చేరికతో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి. కడియం శ్రీహరి బీఆర్ఎస్ ను వీడటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆ పార్టీకి గట్టి దెబ్బే తగిలే అవకాశం ఉంది. ఇప్పటికే పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అధిష్టానం.. లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థి కోసం అన్వేషణ చేస్తోంది. ఈ క్రమంలో

మాజీమంత్రి ,నటుడు బాబూ మోహన్‌కు కెసిఆర్ ఫోన్ చేసి ఆహ్వానించినట్లు సమాచారం. బిఆర్ఎస్‌లో చేరితే వరంగల్ టిక్కెట్ ఇస్తానని అన్నట్లుగా సమాచరం. ఆయన నేడోరేపో పార్టీలో చేరి వరంగల్ టిక్కెట్ సాధించవచ్చు. ఆయన గోల్ కూడా వరంగల్ నుంచి పోటీ చేయడం కనుక ఇద్దరి లక్ష్యం నెరవేరుతుంది.

మొత్తంగా పార్లమెంట్ ఎన్నికల ముందు



బీఆర్ఎస్(ఃఖా)కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే కీలక నేతలందరూ వరుసగా కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరుతున్న విషయం తెలిసిందే. ఇదేకోవలో వరంగల్ లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య కూడా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించడం పెద్ద దెబ్బే. వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ నుంచి తప్పుకుంటు న్నట్లు కడియం కావ్య స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్‌కు ఈ విషయంపై కావ్య లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, పార్టీకి జనాదరణ కరువైన నేపథ్యంలో ఎంపీ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు కావ్య ప్రకటించారు. ఈ క్రమంలోనే స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్‌లో చేరనున్నారు. పార్లమెంట్ బరిలో వరంగల్ కాంగ్రెస్ నుంచి కడియం శ్రీహరి లేదా కావ్యకు టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. తాజా ఘటనలపై ఎక్స్‌లో స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జరగుతున్న పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శూన్యం నుంచే సునామీ సృష్టించిన కేసీఆర్ ఇప్పుడు జరుగుతున్న పరిణామాలకు బెదిరిపోతారా అంటు ప్రశ్నించారు. అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీశాలి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని కొనియాడారు. ఒక్కడుగా బయలుదేరి లక్షల మంది సైన్యాన్ని తయారు చేసి, ఎన్నో అవమానాలు, ద్రోహాలు, కుట్రలు, కుతంత్రాలు అన్నిటిని ఛేదించిన ధీరత్వం కేసీఆర్‌దన్నారు. ఆలాంటి ధీరుడిని కొన్ని కప్పదాట్లు, ద్రోహపు ఎత్తుగడలతో దెబ్బ తీయాలనుకునే రాజకీయ బేహారులకు తెలంగాణ ప్రజలే జవాబు చెబుతారన్నారు. ప్రజా ఆశీర్వాదం, మద్దతుతో 14 ఏళ్లు పోరాడి, ఉద్యమ పార్టీగా తెలంగాణను సాధించి.. తెచ్చుకున్న తెలంగాణ దశను, దిశను మార్చి కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్‌ని, బీఆర్ఎస్ పార్టీని ప్రజలే గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటారన్నారు. నికార్సైన కొత్తతరం నాయకత్వాన్ని తయారు చేస్తామని.. పోరాట పంథాలో కదం తొక్కుతామని కేటీఆర్ తెలిపారు. తండ్రిని ఆకాశానికి ఎత్తేశారు. అక్కడితో ఆగిపోని కేటీఆర్ నేతలపై కూడా సెటైర్లు వేశారు. ద్రోహులకు ప్రజలే బుద్ధిచెబుతారంటూ ఫైర్ అయ్యారు. కచ్చితంగా కేసీఆర్‌ను ప్రజలే కాపాడుకుంటారని అన్నారు. ఆలాంటి ధీరుడిని కొన్ని కప్పదాట్లు, ద్రోహపు ఎత్తుగడలతో దెబ్బ తీయాలనుకునే రాజకీయ బేహారులకు తెలంగాణ ప్రజలే జవాబు చెప్తారు. నాయకత్వం తయారు చేయడం కేసీఆర్‌కు కొత్త కాదని... లక్షల మందిని ఉద్యమంవైపు పరుగులు పెట్టించిన కేసీఆర్ వెనక్కి తగ్గబోరని ఆన్నారు కేటీఆర్. కచ్చితంగా కొత్త నాయకత్వం తయారు చేసుకొని ప్రజల తరఫున పోరాటం చేస్తామంటున్నారు. 'నికార్సైన కొత్తతరం నాయకత్వం తయారుచేస్తాం, పోరాట పంథాలో కదం తొక్కుదాం' అని పోస్టు చేశారు.

# అవినీతి, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ వ్యవహారాల ప్రస్తావన

- **బిఆర్ఎస్÷-ను దెబ్బకొట్టిన కడియం కావ్య వ్యాఖలు**
- **ఎంపి అభ్యర్థుల్లో గుబులు పుట్టించిన కామెంట్స్**
- **క్షేత్రస్థాయి పరిస్థితులను పట్టించుకోని అధినాయకత్వం**

హైదరాబాద్,మార్చి29 (అక్షరం న్యూస్

కడియం కావ్య పోతూపోతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బిఆర్ఎస్ పరువును తీసాయి. కవిత లిక్కర్ స్కామ్, ట్యాపింగ్ వ్యవహారాలు బిఆర్ఎస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను చాటుతున్నాయని తెలిపారు. అందుకే తాను పోటీ చేయలేక పోతున్నానని అన్నారు. దీంతో ఇప్పుడు బిఆర్ఎస్ ఎంపిలుగా పోటీ చేస్తున్న వారికి కూడా ఆమె వ్యాఖ్యలతో నష్టం జరిగే అవకాశం ఉంది. దీనిపై సర్వత్రా చర్చ సాగుతోంది. మరోవైపు సమీక్షా సమావేశాల్లో కెటిఆర్ అహంకారపూరిత వ్యాఖ్యలను కూడా నేతలు, కార్యకర్తలు సహించలేకపోతున్నారు. లోక్‌సభ స్థానాల వారీగా చేస్తున్న సమీక్షా సమావేశాల సందర్భంగా అగ్రనేతల వ్యవహారశైలిపై బీఆర్ఎస్ క్యాడర్‌లో అసంతృప్తి కనిపిస్తోంది. నియోజకవర్గాల వారీ సమీక్ష సమావేశాల్లో రేవంత్ రెడ్డిని తిట్టి ఎన్నికల్లో దున్నిపారేస్తామని ప్రసంగించి వెళ్లిపోతున్నారు. కేటీఆర్ ప్రధానిపైనా, ముఖ్యమంత్రిపైనా నోరు పారేసుకోవటం, దుర్భాషలాడటం చేస్తున్నారు. అవి మీడియాలో హైలెట్ కావొచ్చు కానీ.. ఎన్నికల్లో ఎలా ఉపయోగపడతాయని క్యాడర్ అయోమయానికి గురవుతున్నారు. ఎన్నికల సభల్లో అలాంటి విమర్శలు చేసుకోవచ్చు కానీ.. సమీక్షల్లో చేయాల్సిన అవసరం ఏమిటనేది సమావేశాలకు హాజరయ్యే వారికీ అర్థం కావడం లేదు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించడం లేదు. కనీసం సమీక్షకు ఆహ్వానించిన వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు కూడా ఏ మాత్రం ప్రయత్నించడంలేదు. దీంతో ద్వితీయ శ్రేణి క్యాడర్‌లో అసహనం పెరిగిపోతోంది. పరిస్థితి దిగజారిపోతూంటే.. కేటీఆర్ సమీక్షల పేరుతో పిలిచి .. ఇలా ప్రసంగాలు ఇచ్చి పంపించేస్తూండటంతో చాలా మంది ఆసక్తి కోల్పోతున్నారు. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల ఎంపీ స్థానాలపై హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సమీక్షా సమావేశాలను నిర్వహించారు. అభ్యర్థులు, ఇతర సీనియర్ నేతలు హాజరయ్యారు. కానీ అసలు సమీక్ష అంటూఏమీ జరగలేదు. ఎంపీ స్థానంలో బలాబలాలేంటి..? బలహీనతలేంటి..పొరపాట్లేంటి..? వాటిని ఇప్పుడు ఎలా అధిగమించాలనే సమీక్షలు, చర్చలు జరగగడం లేదు. అధిష్టానం వద్ద పలుకుబడి కలిగిన ఒకరిద్దరు నేతలు మాట్లాడటం, ఆ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌తో మాట్లాడించి, వెంటనే సమావేశాన్ని ముగింప జేయటం పరిపాటిగా మారింది. తమను ఓడించి ప్రజలు తప్పు చేశారని.. వారు తప్పు తెలుసుకుంటారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రెండు కంటే తక్కువ శాతం ఓట్ల తేడా ఉందని ఆ మార్పు రావడానికి ఎంతో కాలం పట్టదని బీఆర్ఎస్ నేతలు సర్ది చెప్పుకుంటున్నారు. కేటీఆర్ పదేపదే ఈ రెండు శాతం తేడా ఓట్ల సిద్ధాంతాన్ని చెబుతున్నారు. ప్రజలు తప్పు చేశారన్నట్లుగా మాట్లాడుకున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. గెలిచిన పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తాయి. వాళ్లకు అవకాశం ఇచ్చిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం భిన్నపరిస్థితులు నెలకొన్నాయి. బీఆరెస్ ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నది. ప్రజలకు తాము ఎంతో చేసినా మమ్మల్ని ఆదరించలేదని వాపోతున్నది. వాస్తవాలను విస్మరిస్తే అవి మరో రూపంలో ముందుకు వస్తాయన్న వాస్తవాన్ని గత పాలకులు ఇప్పటికీ అంగీకరించడం లేదన్న వాదన వినిపిస్తోంది.

తెలంగాణలో కనీ వినీ ఎరుగని అభివృద్ధి చేశామని అయినా ప్రజలు ఓడగొట్టారని .. వాళ్లకు మంచి చేయకుండా యూట్యూబ్ చానళ్లు పెట్టుకున్నా గెలిచేసేవారమని కేటీఆర్ నిట్టూర్పులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేటీఆర్ తీరు చూస్తూంటే? ఆయన ప్రజా తీర్పును జీర్ణించుకోలేకపోతున్నారని సులువుగానే అర్థమవుతుంది. రాజకీయాల్లో అభివృద్ధి అనే ప్రాతిపదికన ఎన్నికలు జరిగితే చరిత్రలో కొంత మంది నేతలకు ఓటమి అనేదే ఉండకూడదు. అయినా వారెవరూ తాము అభివృద్ధి చేయకుండా కుల రాజకీయాల్ని చేసి ఉంటే గెలిచి ఉండేవాళ్లమని అనుకోలేదు. మరోసారి కష్టపడి ప్రజల మనసుల్ని

గెలుచుకనే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకు అంటే అది రాజకీయం. ప్రజాస్వామ్య రాజకీయాలు అంటే అంతే. ప్రజలు ఎందుకు ఎన్నుకుంటారు.. ఎందుకు తిరస్కరిస్తారో అంచనా వేయలేం. అయితే తెలంగాణలో ప్రజలు కేటీఆర్, కేసీఆర్‌లను వద్దనుకోవడానికి .. అభివృద్ధి కారణం కాదు. ఈ విషయంలో ప్రజలు బీఆర్ఎస్ కు మేలైన మార్కులు వేస్తారు. అయినా అధికారంలో ఉండకూడదని కోరుకున్నారు. దానికి కారణం ఖచ్చితంగా యూట్యూబ్ చానళ్లు పెట్టులేకపోవడం కాదు. ఎందుకంటే.. కాంగ్రెస్ కు పది శాతం మీడియా.. ఆన్ లైన్ మీడియా సపోర్ట్ ఉంటే.. మిగతా 90 శాతం బీఆర్ఎస్‌కే ఉంది. లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్ కు అత్యంత కీలకం. ఫలితాలు తేడా వస్తే పార్టీ ఉనికిపైనే ప్రభావం చూపుతుంది. ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకున్న తరవాత లోపాలు సవరించుకుని ప్రయత్నిస్తే కోలుకునే అవకాశం ఉంటుంది. అలా కాకుండా.. ప్రజలే తప్పు చేశారని అనుకుని.. వారు పశ్చాత్తాప పడతారని భావిస్తూ ఆత్మవంచన చేసుకుంటే.. ఇంకా ఇంకా నష్టపోతామని పలువురు నేతలు అంతర్గత సంభాషణల్లో సెటైర్లు వేస్తున్నారు.

# రాయలసీమకు గోదావరి జలాలు తరలిస్తా

- **సీమను సస్యశ్యామలం చేసే పని చేపడతా**
- **మూడు రాజధానుల పేరుతో జగన్ మూడుముక్కలాట**
- **ఫ్యాన్‌ను ముక్కలు చేసి డస్ట్‌బిన్‌లో పడేయాల్సిందే**
- **బనగానపపల్లి ప్రజాగళం సభలో చంద్రబాబు**

నంద్యాల,మార్చి29(అక్షరం న్యూస్

రాయలసీమకు గోదావరి జలాలు తరలించి సస్యశ్యామలం చేస్తానని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుప్రకటించారు. ప్రజాగళం యాత్రలో భాగంగా శుక్రవారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం రోజున బనగానపల్లెకు రావడం సంతోషంగా ఉందని, జాతీయ స్థాయిలో ఏ పార్టీకి దక్కని స్థానం టీడీపీకే దక్కిందన్నారు. కృష్ణా జలాలు రాయలసీమకు అందించిన మహనీయుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. మూడు రాజధానులు చేశానని జగన్ నిన్న నంద్యాలలో చెప్పారు.. కర్నూలులో జుడిషియల్ క్యాపిటల్ ఎక్కడుందో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని, జగన్ పాలనలో అందరూ నష్ట పోయారని, పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచే ముఖ్యమంత్రి కావాలా?.. ఫ్యాన్‌ను ముక్కలు వేసి డస్ట్ బిన్‌లో పడేయాలని పిలుపిచ్చారు. బనగానపల్లె ప్రజలను చూసి ఎండలే భయపడుతున్నాయని, భావి తరాల భవిష్యత్తుకు నాంది పలుకుతానని సభా వేదికగా చంద్రబాబు అన్నారు. కార్మికులకు పనులు దొరకడం లేదు... కార్పొరేషన్‌ల ద్వారా జగన్ ఏ ఒక్కరికీ పైసా ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీని చిత్తు చిత్తు చేయాలని శంఖారావం పూరించానన్నారు. కర్నూలు జిల్లాలో తాగడానికి కూడా నీళ్లు దొరకడం లేదని, జగన్ బస్సు యాత్ర తుస్ మందని, జగన్‌ను ఇంటికి పంపడానికి జనం సిద్దంగా ఉన్నారన్నారు.బాబాయ్ వివేకను చంపి.. చెల్లిని జైలుకు పంపించాలని జగన్ చూస్తున్నారని, బాబాయ్‌ను చంపిన దోషులకు టికెట్ ఇచ్చి వెంట తెచ్చుకుంటున్నారని, చంద్రబాబు విమర్శించారు. అడ్డంగా సంపాదించిన డబ్బును కంటైనర్‌లో తాడేపల్లికి తరలించారని, కంటైనర్‌లలో వంటసామాగ్రి, ఫర్నిచర్ అని వైసీపీ నేతలు అనడం సిగ్గుచేటన్నారు. తనది విజన్ అని... జగన్‌ది పాయిజన్ అని అన్నారు. తంగడంచ, ఓర్వకల్లు, బనవాసిలో అనేక పరిశ్రమలకు శంకుస్థాపన చేశానని.. వాటిని జగన్ ధ్వంసం చేశారన్నారు. మాదిగలకు న్యాయం చేసే బాధ్యత తనదని, వర్గీకరణకు ఎన్డీయే కూడా ఒప్పుకుందని చంద్రబాబు చెప్పారు. మూడు సిలిండర్లు ఇచ్చి దీపం పథకాన్ని వెలిగిస్తానని, బీసీలకు 50 ఏళ్లకే ఫించను ఇస్తానని స్పష్టం చేశారు. వాలంటీర్ల ఉద్యోగాలకు తనది గ్యారంటీ అని, వేతనాలు కూడా పెంచుతానన్నారు. జగన్ ఐదేళ్లలో రూ. 12 లక్షల కోట్లు అప్పు చేశారని, టీడీపీ మతసామరస్యానికి ప్రతీకని, ప్రతి ఒక్క మైనార్టీకి అండగా ఉంటానని అన్నారు.

## కళ తప్పిన పల్లె నర్సరీ వనం

- ఎండుతున్న మొక్కలు
-పట్టించుకోని మండల అధికారులు




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 29(అక్షరం న్యూస్):** పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె నర్సరీ వనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది కానీ క్షేత్ర స్థాయిలో పల్లె నర్సరీ వనాల పరిస్థితి అధ్వాన్నంగా కనిపిస్తోంది గంగారం మండలం లోని కోమట్లగూడెం గ్రామంలో పల్లె నర్సరీ వనం నీళ్లు లేక మొక్కలు ఎండిపోతున్నాయి రహదారికి సమీపంలో ఉన్న పల్లె నర్సరీ వనాన్ని రహదారి మార్గాన వెళ్తే ఉన్న తాధికారులు పట్టించుకోవడం లేదు గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఉపాధి హామీ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ఎంత వరకు సమంజసం అని అధికారుల పై ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రహదారి మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు కూడా అధికారుల పై విమర్శలు గుప్పిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పల్లె నర్సరీ వనం లో చెత్త చెదారాన్ని తొలగించి నీటి సౌకర్యాన్ని కల్పించి పల్లె ప్రకృతి లో ని మొక్కల్ని కాపాడవలసిందిగా గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మైనర్ బాలిక జాడి శ్రీజకు పెళ్లి చేస్తున్న తండ్రి




మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ మార్చి 29(అక్షరం న్యూస్) కొత్త గూడ మండలం లోని జంగావానిగూడెం (రాంపూర్) గ్రామానికి చెందిన జాడి శ్రీ ను కవిత దంపతుల కనిష్ట పుతిక శ్రీ జ కు శుక్రవారం రోజున ఉదయం 9-25 ని"లకు ముహూర్తం కళ్యాణ జిఆర్ గార్డెన్స్ జయశ్రీ టాకీస్ వెనుక నర్సంపేట లో జరుగుతున్నాది పెళ్లి కూతురు కు వయస్సు ఉంటే కులం సంపాదయ ప్రకారం ఇంటి దగ్గర కావాల్సిన పెళ్లి వయస్సు లేనందున నర్సంపేట జయశ్రీ టాకీస్ వెనుక జిఆర్ గార్డెన్స్ లో జరగనున్నది దీనిపై అధికారులు స్పందించి కట్టిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు

## పలు శుభకార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 29 /అక్షరం న్యూస్ :** ఖమ్మం నియోజక వర్గ పరిధిలో శు క్రవారం జరిగిన పలు శుభకార్యక్రమాలకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఖమ్మం నగరంలో బల్లేపల్లిలో మద్దిన్ని జీవన్ కుమార్ నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. రఘునాథపాలెం మండలం పుతానితండాలో జరిగిన బానోత్ శంకర్ నాయక్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను కానుకగా అందించి, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని దీవించారు.

## వీధి కుక్కలతో జాగ్రత్త



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 29 అక్షరం న్యూస్:** రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో పార్వా వైరస్ లక్షణాలతో వీధి కుక్కలు సంచరిస్తున్నాయని తద్వారా గ్రామ ప్రజలు రోగాల భారిన పడే ప్రమాదముందని రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ ఆందోళన వ్యక్తం చేశారు. కుక్కల శరీరంపై జుట్టు రాలి రక్తపు వీరేచనాల కారణంగా భరించలేని దుర్వాసనలతో వీధికుక్కలు తిరుగుతున్నాయని వీటిని కాటేసిన దోమలు ప్రజలను కరిస్తే జ్వరం శారీరక నొప్పులు వస్తున్నాయని నియంత్రణ దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరినట్లు దాసరి శివ వెల్లడించారు.

## పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లకిడి భాస్కర్

- ప్రధాన కార్యదర్శిగా కోటగిరి శ్రీనివాస్




**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 29 అక్షరం న్యూస్:** పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లకిడి భాస్కర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సంద మొగిలి ప్రకటించారు. అధ్యక్ష స్థానానికి పోటీచేసిన లకిడి భాస్కర్ 68 ఓట్లు సాధించగా డొంకెన రవీందర్ 42 ఓట్లు సాధించారు. రవీందర్ పై 26 ఓట్ల మెజారిటీతో భాస్కర్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఉపాధ్యక్షుడిగా అల్లాడి పని కుమార్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా తోడెంగల అశోక్, కోశాధికారి కోట సురేందర్, లైబ్రరీ కార్యదర్శిగా బొంకూరి సంతోష్ బాబ్జీ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా బర్ల రమేష్ బాబు, మహిళా ప్రతినిధిగా ఎస్ వి రమాదేవి, జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఆసరి రమేష్, వడ్లకొండ రమేష్, పుట్ట రవి ఎన్నికైనట్లు సంద మొగిలి ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని న్యాయవాదులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# రామగుండం నియోజకవర్గంలో తుగ్లక్ పాలన మొదలైంది




- అసలు ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడు అనే భయం లో ప్రజలు.
- ఎలాంటి నోటీసులు లేకుండా రాత్రికి రాత్రి బుల్డోజర్ తో కూల్చడమేంటి.
- ఓల్డ్ అశోక్ థియేటర్ సింగరేణి కార్మికుల క్వార్టర్ల కూల్చివేత చేస్తున్నది ఎవరు?
- సింగరేనా!రామగుండం కార్పొరేషనా!ఎమ్మెల్యే నా! ఎవరు అనేది స్పష్టం కాక చిరు వ్యాపారుల ఆందోళన. మీరు చేస్తున్నదేంటో బాధితులను అఖిలపక్షాల నాయకులను పిలిచి చర్చించి చేస్తున్నది చెప్పాలి.
- ఎమ్మెల్యే కు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హితువు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 29/అక్షరం న్యూస్:** గోదావరిఖని పట్టణంలోని చిరు వ్యాపారులను సింగరేణి కార్మికుల డిపెండెంట్ లు కుటుంబాలు నివాసం ఉంటున్న క్వార్టర్ల లను కూల్చివేసేందుకు దౌర్జన్యానికి పాల్పడుతు ఓల్డ్ అశోక్ థియేటర్ కూల్చివేత చుట్టుపక్కల ఉన్న చిరు వ్యాపారులను తొలగించాలని భయభ్రాంతులకు గురి చేయడం రామగుండంలో తుగ్లక్ పాలన మొదలైందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న హాయంలో మాజీ మంత్రి కేటీఆర్ ను ఒప్పించి మాజీ సీఎం కేసీఆర్ ను మెప్పించి రామగుండం కార్పొరేషన్ కు వందలాది కోట్ల నిధులను తెచ్చామని ఆ నిధులతోనే ప్రస్తుతం అభివృద్ధి చేస్తూ తన వంద రోజుల పాలన లో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే సొంతగా నిధులు తేలేకపోయారని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న తాను గోదావరిఖనిలో మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేశానని తద్వారా కొంతమందికి నిరుద్యోగులకు ఉపాధి లభించింది అని రామగుండం నియోజకవర్గంలోని ప్రజలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందుతుందని వారి ఆరోగ్యం బాగుపడుతుందని ఆలోచన చేసి మెడికల్ కాలేజీ తెచ్చామని ఆ విధంగా ప్రజాపాలన చేయాల్సింది పోయి ప్రజలకు మేలు జరిగే పనులను పక్కనపెట్టి వారిని భయాందోళన గురి చేసే విధంగా పనులు ఉండవద్దని ఏండ్ల తరబడి జీవిస్తున్న చిరు వ్యాపారులు సింగరేణి కార్మిక కుటుంబాలు వాటన్నింటినీ కూల్చివేత పేరుతో తొలగిస్తామనడం సరైంది కాదని ముందుగా ప్రజలకు సమాజానికి తను చేస్తున్న విధానాన్ని చెప్పాలని అన్నారు.రాత్రికి రాత్రే బుల్డోజర్లతో స్థానిక లక్ష్మీ నగర్ లోని ఓల్డ్ అశోక్ థియేటర్ ను కూల్చివేయడం చుట్టుపక్కల అనుకుని చిరు వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న చిరు వ్యాపారుల షట్టర్ షాపులను తొలగించాలని అనడం తో వారి జీవితాలు అగమ్య గోచరంగా మారుతున్నాయని అన్నారు ఎలాంటి నోటీసులు అందజేయకుండా దౌర్జన్యంగా కూల్చివేత పనులకు పూనుకున్నది ఎవరనేది స్పష్టం కాక ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు ఈ కూల్చివేతకు పాల్పడుతుంది సింగరేణి ఏనా!లేక రామగుండం కార్పొరేషనా!స్థానిక ఎమ్మెల్యే నా! కాంగ్రెస్ నాయకులా! ఇలా ఎవరన్నది స్పష్టం కాకుండా ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చి వేస్తున్నారని తన దృష్టికి బాధితులు తీసుకొచ్చారని ఈ విషయమై ఎమ్మెల్యే చిరు వ్యాపారులకు ప్రజలందరికీ జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని బాధితులు అందరిని అఖిలపక్ష నాయకులను పిలిపించి తాను చేస్తున్న అభివృద్ధి పనుల ప్రణాళిక ఏంటి కూల్చివేతల వల్ల జరిగే అనర్థాలు ఏంటి వారికి ఎలాంటి జీవనోపాధి కల్పిస్తారని విషయాలను స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని వెంటనే సమీక్ష సమావేశం నిర్వహించాల్సిందిగా ఆయన ఎమ్మెల్యేకు సూచించారు రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పట్టణాన్ని సుందరీకరణను చేయడానికి రోడ్లను విస్తరించడానికి అభివృద్ధి చేయడానికి అందరూ స్వాగతిస్తున్నారని చేస్తున్న అభివృద్ధిలో కూల్చివేతలు ఒకవైపునుండే కాకుండా రోడ్డు సెంటర్ నుండి ఇరువైపున కూల్చివేతలు చేయాల్సిన అవసరం ఉందన్నారు తమ కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకుల షెటర్లు భవంతులు ఉన్నందున పోచమ్మ మైదానంలో అక్రమంగా ఆక్రమించిన భవంతులను ఎందుకు కూల్చివేయడం లేదని ప్రశ్నించారు చిరు వ్యాపారం చేసుకుని బ్రతికే వారి పరిస్థితి ఆత్మహత్యలకు ప్రేరేపించేదిగా ఉందని అంతేకాకుండా తను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఫ్లెక్సీ హోల్డర్ వారందరూ మద్దతుగా ఉన్నారని నెపంతో ప్రతి కారం తీర్చుకునేందుకే ఫ్లెక్సీ హోల్డింగ్ లను ఆ యజమానులకు తెలియకుండా తొలగించి కక్షసాధింపు ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు మార్పు అని మార్పు అని ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలో అమలు చేస్తామని 5 గ్యారెంటీలు కూడా అమలు చేయలేదని ప్రజలు ఎక్కడ నిలదీస్తారు అని 4000 వృద్ధాప్య పెన్షన్ 6000 వికలాంగుల పెన్షన్ మహాలక్ష్మి 2500 గ్యాస్ సిలిండర్ 500 ఉచిత 200 యూనిట్ల కరెంటు ఇందిరమ్మ ఇండ్ల గురించి నిలదీస్తారని ఆ గ్యారంటీలను మరిచిపోయేందుకే మరలించేందుకే కూల్చివేత దౌర్జన్యానికి తెరలేపారని చందర్ విమర్శించారు రైతులకు సాగునీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని రైతు బీమా డబ్బులు చెల్లించక రైతు రుణ మాఫీ చేయకుండా రైతుబంధు రైతు బీమా కౌలు రైతుకు బీమా బంధువు అమలు చేయకుండా రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు రైతన్ననికి సాగునీరు ప్రజలకు తాగునీరు అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు పెద్దపెల్లి జిల్లాలోని రైతన్న లను ఆదుకునేందుకు రామగుండం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చే మాట్లాడి పంట పొలాలు ఎండిన రైతులకు



ఒక్కొక్కరికి 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించే విధంగా చేయాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు.

**30న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 36 గంటల రైతుల నిరసన దీక్ష.**

రైతన్ననికి అండగా ఉండేందుకు పంట పొలాలు ఎండిపోయి రైతన్నలు నష్టపోతున్న వారికి అండగా నిలిచేందుకు బి ఆర్ ఎస్ పార్టీ అన్నివేళలా మద్దతుగా నిలుస్తుందని రైతాంగ సమస్యలపై వారికి నష్టపరిహారం చెల్లించేందుకు ఈనెల 30న శనివారం ఉదయం 9 గంటలకు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ కేంద్ర పార్టీ కార్యాలయంలో 36 గంటల పాటు రైతు నిరసన దీక్ష చేపట్టబోతున్నామని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరు కంటి చందర్ తెలిపారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పాల్గొంటారని మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఈ కార్యక్రమం విజయవంతం కోసం పార్టీ అధ్యక్షులు రామగుండం కార్పొరేషన్ లోని డివిజన్ ఇన్చార్జీలు కార్పొరేటర్లు,ఎంపీపీలు వైస్ ఎంపీపీలు మాజీ సర్పంచులు మండల స్థాయి అధ్యక్షులు గ్రామ కమిటీలు డివిజన్ కార్పొరేటర్లు ప్రతి ఒక్కరు రైతు కమిటీలు రైతన్నలు పెద్దపల్లి జిల్లాలోని మంథని రామగుండం పెద్దపల్లి ప్రాంతాల్లోని ప్రతి ఒక్క బిఆర్ఎస్ సైనికుడు తరలిరావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు కృష్ణవేణి కవితా సరోజిని నాయకులు మురళీధర్ రావు పిటి స్వామి కేజీ భాష గోపు ఐలయ్య యాదవ్ జెవి రాజు బొడ్డు రవీందర్ భక్తి కిషన్ జిట్టవేణి ప్రశాంత్ జక్కుల తిరుపతి దేవరాజ్ ఆడప శ్రీనివాస్ నూతి తిరుపతి బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ముద్దసాని సంధ్యారెడ్డి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి




- జిల్లా సాయి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన కౌన్సిలర్

**మార్చి 29/అక్షరం న్యూస్:** మొదటగా టాస్ వేసి క్రీడను ప్రారంభించిన బిజెపి పట్టణ అధ్యక్షులు 4వ వార్డు కౌన్సలర్ శీలం రాంబాబు గారు మాట్లాడుతూ...... యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని , భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి నర్సంపేట ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే , ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు. గెలిచాము అని గర్వపడవద్దు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి. ఓడిపోయినా ఓటమి వజయానికి నాందిగా భావించాలి. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక వికాసానికి దోహద పడతాయని యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెరిగిందన్నారు.యువత కనబరిచిన ప్రతిభ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. నర్సంపేట బిజెపి పట్టణ అధ్యక్షులు లిశీలం రాంబాబులి గారు అన్నారు. ఈ క్రీడలలో విజయం సాధించిన విజేతలకు ప్రథమ బహుమతిగా 40వేల రూపాయల నగదును శీలం అయోధ్య జ్ఞాపకార్థం ప్రథమ బహుమతిగా షీల్డ్ ను అందజేయనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 వార్డ్ కౌన్సిలర్ గోల్య నాయక్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, గూడూరు సందీప్ వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నూనె రంజిత్ యువ మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్ ప్రధాన కార్యదర్శి భవాని శంకర్ యువ మోర్చా ఉపాధ్యక్షులు కోమల సప్తగిరి పట్టణ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి ఠాకూర్ శివాంజనేయ సింగ్ కందికొండ శీను మద్దెల శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శులు ఠాకూర్ విజయ్ సింగ్, సామల ప్రవీణ్ కుమార్, వరంగంటి రాజ్ కుమార్ కోశాధికారి రవీంద్ర చారి ఓబీసీ మోర్చా అధ్యక్షులు తౌటం నిశాంత్ ప్రధాన కార్యదర్శి నరేష్ కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ ప్రభాకర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో పనివేళలు మార్చాలి

**రామగిరి( పెద్దపెల్లి జిల్లా) మార్చి 29 అక్షరం న్యూస్:** వేసవి కాలం సందర్భంగా ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి సింగరేణి అన్ని రంగాల కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సింగరేణి యాజమాన్యాన్ని కోరడమైనది. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్జీ 3 ఏరియాలోని సివిల్ విభాగంలో నిర్వహించిన కార్యక్రమానికి ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ మార్చి నెలలోనే వేసవి కాలము ఉధృతంగా ఉన్నది ఇప్పటికి 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటి ఉన్నందున కాంట్రాక్టు కార్మికులు పనుల వద్ద వేసవి తాపానికి తాళలేక చాలా ఇబ్బందులకు గురి అవడమే కాకుండా అనారోగ్యాలకు పాలవుతున్నారు దీనివల్ల కార్మికులు విధులకు హాజరు కావడం కూడా ఇబ్బందులు అవుతున్నాయి ఇట్టి విషయము సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే అన్ని విభాగాల అధికారులకు జిఎంలకు ఐఎఫ్టియు ద్వారా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ వేసవి సందర్భంగా ఉచితంగా కార్మికులకు మజ్జిగ , ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ఇవ్వడమే కాకుండా ప్రైవేట్ సెక్యూర్ కు పని స్థలాల్లో షెల్టర్స్ నీటి సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా అన్ని ఏరియాల జిఎంలను కోరడం జరిగింది అన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఉదయం 6 గంటల నుంచి ఒంటిగంట వరకు మాత్రమే పనులు నిర్వహించే విధంగా కింది అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పత్రిక ముఖంగా అన్ని ఏరియాలో జిఎంలను కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో సదయ్య, వెంకటేష్ రమేష్, శ్రీనివాస్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గాన్ని అభినందించిన లాయర్లు



**పెద్దపల్లి టౌన్ మార్చి 28 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 25 సంవత్సరానికి గాను అధ్యక్ష కార్యదర్శులుగా లకిడి భాస్కర్ కోటగిరి శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారి చంద మొగిలి పేర్కొన్నారు గురువారం సాయంత్రం జిల్లా కేంద్ర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా అల్లాడి ఫణి కుమార్ సంయుక్త కార్యదర్శిగా టి.అశోక్ లైబ్రరీ సెక్రటరీగా బొంకూరి సంతోష్, కోశాధికారిగా సురేందర్ గౌడ్ క్రీడా సాంస్కృతిక కార్యదర్శిగా బర్ల రమేష్ బాబు లు ఎన్నిక కాగా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పుట్ట రవికుమార్ ఆసరి రమేష్ వడ్లకొండ రమేష్ ఎన్నికయ్యారు వీరి ఎన్నిక పట్ల పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు వారిని సత్కరించారు.

## 31న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఖమ్మం రాక

**- పార్లమెంట్ సన్నాహక సమావేశం విజయవంతం చేయండి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్**




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చి.29 /అక్షరం న్యూస్ :** ఈనెల 31వ తేదీన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్,విశిష్ట అతిథిగా రాష్ట్ర కో–ఆర్డినేటర్ మాతాపురం బాలయ్య లు హాజరుకానున్నారని ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నకల్లో బీఎస్పీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న సమావేశంలో శ్రేణులకు దిశనిర్దేశం చేయనున్నారని కావున సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు, అసెంబ్లీ కమిటీ సభ్యులు, మండల,పట్టణ కమిటీ నాయకులు, మహిళా నాయకులు, బహుజన కార్మిక విభాగం అన్ని శాఖల నాయకులు, బహుజన వాలంటరీ ఫోర్స్ సభ్యులు బీఎస్పీ కార్యకర్తలు, అభిమానులు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వినకొండ రంజిత్,కొప్పుల వినయ్ కుమార్, గుడిమెట్ల లోకేష్, నన్ను, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


**- తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన టిడిపి శ్రేణులు**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 29/అక్షరం న్యూస్:** గోదావరిఖని గాంధీనగర్ లోని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ రామగుండం మున్సిపల్ అధ్యక్షులు కోటగిరి పాపయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపల్లి సత్యనారాయణ విచ్చేసి తెలుగుదేశం పార్టీ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షులు మోదిగంటి దామోదర్ రెడ్డి స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు.అనంతరంతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు కేకును కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దశ నుండి ఇప్పటివరకు జరిగిన పరిణామాలను నెమరు వేసుకుంటూ ప్రజలందరూ రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి సంగేపు రాజు,రాష్ట్ర నాయకులు గుండబోయిన ఓదెలు,కంది చంద్రయ్య,పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎండి వాజిద్,పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రం అంకిరెడ్డి, పార్టీ నాయకులు చిటికెల రాజలింగం,పెగడపల్లి రాజనర్స్, కంది చందు,రాష్ట్రమహిళా నాయకురాలు నారెడ్డి స్వరాజ్యం,కోసి నర్మద తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## నాలుగో విడతలో అవినీతి నిలదీన వార్డు మెంబర్లు, యువకుల కుమ్మక్కు

**- స్పందించని ఎంపిడివో యంపిఓ**
**- పట్టించుకోని జిల్లా అధికారులు**
**- వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు**
**- గ్రామాల్లో అభివృద్ధి పనుల జాడలేదు**
**ఐదో విడిత ప్రల్లె ప్రగతి పనులలో మురికాలువలను పట్టించుకోవంలేదు**



**మహబూబాబాద్ జిల్లా/గంగారం/మార్చి 29 (అక్షరం న్యూస్):** గంగారం మండలం కోమట్లగూడెం గ్రామ పంచాయతీలో 4నెలల క్రితం జరిగిన ప్రల్లె ప్రగతి ఐదో విడితలో ప్రజల మధ్య జరిగిన మొదటి గ్రామ సభలో 2019 నుండి 2024 సంవత్సరం వరకు జరిగిన పనులకు సంబంధించి న చెక్కులు బిల్లులుపై ఆరా తీయగా గ్రామాల్లో విద్యుత్ ధీపాల కోసం ఖర్చు చేసిన ఐదు లక్షల 50 వేలరూపాల చెక్కు ల గురించి ప్రజలు నీల దీయగా పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ ఉప సర్పంచ్ ఇప్పుడు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఏలాంటి సమాధానాలు చేప్పక పోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు వార్డు మెంబర్లతో ఏలాంటి సమాచారం ఇవ్వకుండా ఫోర్జరీ సంతకాలతో కోమట్లగూడెం గ్రామ పంచాయతీ నిధులు ఒక కోటి ముప్పై రెండు లక్షల రూపాయల ను దుర్వినియోగం చేశారు తేదీ నుండి చెక్కు నంబర్లతోఉన్నాయి అన్ని నిలదీన వార్డు మెంబర్లు యువకులు రెండు రోజుల్లో గ్రామ పంచాయతీ లో ఏమి అవినీతి జరగలేదు అన్నారు ప్రజా ప్రతినిధులు కోంత మంది ప్రజలు అవినీతి పాల్పడ్డారు అని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయం నెల గడుస్తున్నా ఇంతవరకు అధికారులు స్పందించకపోవడం గ్రామ స్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు దీనిపై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు,

# ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి..





**- పార్లమెంట్ ఎన్నికల తర్వాత ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం నుంచి తీపి కబురు అందిస్తా.**
**- గతంలో సెస్ పరిధిలో 100 కోట్ల కుంభకోణం గురించి మాట్లాడిన వారు నేడు సెస్ పరిరక్షణ కు కృషి చేయాలనటం వెనుక మతలబేంటి.**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**
**- ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించిన సంకేపల్లి,శభాష్ పల్లి గ్రామస్తులు.**
**- కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రావరం ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ-స్వామి.**
**- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చు - 29 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి,శభాష్ పల్లి గ్రామాల్లో ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేములవాడ అర్బన్ మండలం రుద్రావరం ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ–స్వామి,రుద్రావరం గౌడ సంఘం అధ్యక్షుడు పార్వతి వేణు ,నాగుల మనోహర్ పార్వతి సాయిలు,రుద్రావరం గౌడ సంఘం యువత అధ్యక్షుడు గాలిపెల్లి బాబు,వంకాయల మహేష్ ల ఆధ్వర్యంలో సుమారు 200 మంది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..

ఎమ్మెల్యే గా గెలిచి మొదటి సారిగా సంకేపల్లి,శభాష్ పల్లి కి వచ్చిన ప్రభుత్వ విప్ ను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు..

గ్రామస్తులు మాట్లాడుతూ ముంపు గ్రామాల సమస్యల పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పూర్తిగా అవగాహన ఉందని,వాటి పరిస్కారనికి కృషి చేస్తారని అన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో మీ ముందుకు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని వచ్చానని మీరు నాపై నమ్మకం ఉంచి నన్ను వేములవాడ ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మీకు ఎల్లవేళలా రుణపడి ఉంటాను అన్నారు.

గత పది సంవత్సరాల నియంతృత్వ పరిపాలనకు చరమ గీతం పాడుతూ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో తోడ్పాటున అందించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

గతంలో చెప్పినట్టుగానే మీలో ఒకడిగా ఉంటూ మీ ఇంటి బిడ్డగా ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తానన్నారు.. నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని కళ్లారా చూసానని మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. 2014 సంవత్సరంలో మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని నేడు అప్పుల కుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందినది అన్నారు.. నేడు 6 లక్షల కోట్ల రూపాయల అప్పుగా చేసారని,దానికి మనం బ్యాంక్ లకు ప్రతి ఏటా 70 వేల కోట్ల చెల్లిస్తామన్నారు. ప్రజల మద్దతుతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంపై బావ బామ్మర్దులు కేసీఆర్ కేటీఆర్ ప్రభుత్వం కూలిపోవాలని శాపనార్థాలు పెడుతున్నారన్నారు.. గత ఎన్నికల్లో ఓడిపోయాం అన్న బాధలో ఉంటూ,ఒక వైపు టిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులందరూ చేజారుతున్న బాధ మరోవైపు ఉందన్నారు...

మొన్న వరంగల్ లో కడియం శ్రీహరి కూతురుకు పార్టీ ఎంపీ టికెట్ ఇస్తే ఎంపీగా పోటీ చేయనని,బీఆర్ఎస్ వారు ఫోన్లు ట్యాప్ చేస్తూ మాటలు కూడా వింటున్నారని, భూ కబ్జా కేసులో ఉన్నాయని ప్రజలు మన వెంట లేరని వారు కూడా పార్టీ నుంచి వెళ్ళిపోతున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతు భార్యాభర్తల మాటలు వ్యాపారస్తుల మాటలు సినిమా ప్రముఖులను రాజకీయ నాయకులు వేములవాడలో నా ఫోన్ కూడా టాప్ చేశారని ఆరోపించారు.. టిఆర్ఎస్ వారు టిఆర్ఎస్ పార్టీ నుండి తెలంగాణ పదం తీసివేసి బిఆర్ఎస్ గా మార్చినప్పుడే తెలంగాణ ప్రజల పేగు బంధం నుండి తెంచుకున్నారని అన్నారు...

బతుకమ్మను తనే కనిపెట్టినట్లు కవిత చేసిందని,ప్రస్తుతం కవిత లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ చెయ్ తీహార్ జైల్లో, ఫోర్జరీ,ఛీటింగ్ కేసులో సంతోష్ రావు, బావ బామ్మర్దులు హరీష్ రావు కేటీఆర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లు కలసి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేస్ లో రోజుకు ఒక కథనం వినిపిస్తున్న వేళ మతి కోల్పోయి మాట్లాడుతున్న మాటలు తప్ప ఇంకోటి కాదన్నారు. 9వ ప్యాకేజీ పూర్తి చేయకుండా 10 ప్యాకేజీ 11 ప్యాకేజీ పూర్తి చేశారని,పక్కన ఎల్లంపల్లి ప్రాజెక్టు,ముంపు గ్రామాలకు ఎలాంటి ఉపాధి పరిశ్రమలు తేలేదన్నారు.. గతంలో సెస్ లో అవినీతి అక్రమాలు 100 కోట్ల కుంభకోణం జరిగిందని మాట్లాడి, సెస్ లో ఉన్న అవినీతిని బయటకు తీస్తా అని, వారు ఇప్పుడు మళ్లీ మా ప్రభుత్వ వద్దకు రావడం వెనక ఉన్న మతలబు జరిగిందని ప్రశ్నించారు..

సెస్ ను ఈఆర్ సి ట్రాన్స్కో లో విలీనం చేయాలని వస్తే అదేరోజు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడనని గుర్తు చేశారు.. సెస్ ను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు.. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం చలికాలంలో ఏర్పడిందని, వేసవికాలం అయిపోయి వర్షాకాలంలో వర్షాలు పడకుంటే కరువు వచ్చిందంటే ఒక అర్థం ఉంటుంది కానీ ఇప్పుడు వర్షాలు పడడం లేదని వాళ్ళు చేస్తున్న వాదనలో నిజం లేదన్నారు.. వాళ్ళ మాటలు చూస్తుంటే బావా బామ్మర్దులు కలిసి రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించాలని కంకణం కట్టుకున్నారని అనిపిస్తుందన్నారు.. ముంపు గ్రామాల సమస్యలపై ఎన్నో రాజీలేని పోరాటాలు చేశామని, ప్రస్తుతం వాటన్నింటినీ పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దాం అన్నారు. అనుపురం గ్రామంలో మహిళా తల్లులకు కుట్టు మిషన్ శిక్షణ శిబిరం లో 1465 మంది శిక్షణ తీసుకుంటున్నారని అన్నారు.. శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు ఇవ్వడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాంలో కుట్టే బాధ్యత ఇప్పించడం జరుగుతుందన్నారు..

ముంపు గ్రామాల నిర్వాసిత ప్రజల పడుతున్న కష్టాలు తెలుసుకోవడానికి ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పిసిసి అధ్యక్షుని హోదాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ముంపు గ్రామాల పరిధిలో నిద్ర చేసి అక్కడి ప్రజలకు ధైర్యాన్ని నింపారని గుర్తు చేశారు.ఎన్నికల తర్వాత స్పెషల్ ప్యాకేజీ తీసుకొని ముంపు గ్రామాల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంపు గ్రామాల ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు,పరిశ్రమల ఏర్పాటు లో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కార్మికుల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి.....**
**- పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే ఏప్రిల్ 1నుండి సమ్మె చేస్తాం....**
**- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెండెంట్ కు సమ్మె నోటీసు ఇచ్చిన ఏఐటీయూసీ కార్మిక నాయకులు...**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.29/ అక్షరం న్యూస్ :** టివివిపి ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 5 నెలలుగా జీతాలు లేక చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్న కార్మికులకు మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు జీతాలు సకాలంలో రాక కార్మికులు కుటుంబాల పోషణకు అవస్థలు పడుతున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు 1వ తేదీ జీతాలు చెల్లిస్తామని చెప్పిన హామీని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే ఏప్రిల్ 1 నుండి నిరవేదిక సమ్మె రాష్ట్రవ్యాప్తంగా చేయబోతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెండెంట్ డాక్టర్ ముక్కెంటేశ్వరరావు కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో బికేయంయు జిల్లా సహాయ కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు వీ.పద్మజ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వీశంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నరపు వెంకటేశ్వర్లు, ఎస్. కె. పాషా, రామకృష్ణ, కనకదుర్గా, అజయ్, నాగలక్ష్మి, పద్మ, స్వరూప, జ్యోతి, రము, దినేష్, గోపాల్, రామకృష్ణ, సుజాత, రుక్మిణీ, హుస్సేన్, సత్యవతి, హేమంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులు పరిమితి మించి వైద్యం చేయరాదు

**- వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ఎన్ హరిబాబు**




**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ మార్చి 29 అక్షరం న్యూస్:** డివిజన్లోని ఆర్ఎంపి పి.ఎం.పి అసోసియేషన్ భవనంలో జరిగిన గ్రామీణ వైద్యుల సమావేశంలో గ్రామీణ వైద్యుల వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ఎన్ హరిబాబు మాట్లాడుతూ

వైద్యాధికారులు ఆర్ఎంపీలను అదుపు చేసే ముందు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నియమావళి ప్రకారం ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక క్వాలిఫై డాక్టర్ అందుబాటులో ఉండి వైద్యం చేసేలా చర్యలు చేపట్టాలి. జీవించి ఉండడం ప్రజల ప్రాథమిక హక్కు. ప్రజల జీవించాలంటే వైద్య సేవలు అందుబాటులో ఉండాలి. వైద్య సేవలు అందుబాటులో ఉండాలంటే క్వాలిఫై డాక్టర్లు గ్రామాలలో స్థానికంగా నివసిస్తూ వైద్యం చేయాలి. అలా క్వాలిఫై డాక్టర్లను గ్రామాల్లో నివసించే విధంగా చేయగలిగినట్లయితే ఆర్ఎంపీ వ్యవస్థ దానికి అదే అంతరించిపోతుంది. మన దేశంలో వైద్య వ్యవస్థ మొత్తం లోప భూయిష్టంగాను, అవినీతి మయంగాను భ్రష్టు పట్టిపోయింది. దానిని సరి చేసే బదులు పొట్టకూటి కోసం వైద్యం చేస్తున్న గ్రామీణ వైద్యుల వెంటపడటం అధికారులకు సమంజసం కాదు. 429 జీవో ప్రకారం గ్రామీణ వైద్యుల వ్యవస్థ పారామెడికల్ బోర్డు కు అనుసంధానమై ఉంది. పారామెడికల్ బోర్డు విషయాల్లో కలుగజేసుకోవటానికి మెడికల్ కౌన్సిల్ కు అధికారం లేదు. అలాంటప్పుడు పారామెడికల్ బోర్డుకు అనుసంధానమైన గ్రామీణ వైద్యుల వ్యవస్థను రద్దు చేయించాలనుకోవడం, అధికారులు వారి మాటవిని గ్రామీణ వైద్యులపై దాడులు నిర్వహించడం సబబు కాదు. గ్రామీణ వైద్యులు లు అబార్షన్లు చేయడం, ఆపరేషన్ చేయడం లాంటి క్రిమినల్ క్రిమినల్ చర్యలకు పూనుకుంటే మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాం కానీ ఇంజక్షన్ చేయవద్దు, మందులు ఇవ్వవద్దు అంటే ఎలా బ్రతకాలో చెప్పండి? ప్రథమ చికిత్స చేసి ప్రభుత్వ ఆసుపత్రులకు పంపాలంటే మేం బ్రతకటానికి జీతాలు ఇవ్వండి. 429 జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డులు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టింది. ఈ విషయాన్ని విస్మరించి మంత్రులు,ఎమ్మెల్యేలు అధికారులను అదుపులో ఉంచకపోవడం శోచనీయం. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారులను శాసించే హక్కు ప్రభుత్వానికే ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని గ్రామీణ వైద్యులపై అధికారులు జరుపుతున్న దాడులను వెంటనే ఆపించాలి. దాడులు ఇలాగే కొనసాగితే మేము నిరసన కార్యక్రమాలు చేపడతాం. అందువలన ప్రభుత్వం అప్రతిష్టపాలైనా, కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగినా వైద్యాధికారులే బాధ్యత వహించాలి. వారు అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పి సదానందం, పి మధు,జిల్లా ప్రధాన కార్యదర్శి పసరగొండ రమేష్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు టీ.స్వామినాథ కే. భరత్ కుమార్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, డివిజన్ ఉపాధ్యక్షులు వేణు గోపాల్ ,ప్రచార కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్, డివిజన్ కోశాధికారి జన్ను నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకరయ్య ధనంజయ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు చక్రపాణి, కుమారస్వామి ఐలయ్య హనుమయ్య నార్లపురం ఐలయ్య, జలగం రమేష్ డి శ్రీనివాస్ కొత్తకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు

**- నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు**
**- నేరాల నియంత్రణకు పోలీసు వారు చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలి : డిఎస్పీ రెహమాన్**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి. 29/ అక్షరం న్యూస్‌బీ నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కొత్తగూడెం పట్టణ డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను సీజ్ చేసి అట్టి వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈరోజు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు. కొత్తగూడెం వన్టౌన్, టూటౌన్ మరియు ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ఈ రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన ఇద్దరిపై, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురిపై చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లకు పాల్పడే నేరస్తులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారని, అట్టి నేరాల నియంత్రణ, చేధన కొరకు ఈ విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.



కొత్తగూడెం పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో నెంబర్ ప్లేట్లు లేకుండా గానీ, నెంబర్ ప్లేట్లు టాంపర్ చేసి గానీ ఎవరైనా పట్టుబడితే వారిపై చీటింగ్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నేరాల నియంత్రణకు పోలీసు వారు చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్, ట్రాఫిక్ ఎస్సైలు నరేష్, మదార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం తెలియని కోనరావుపేట మండల పంచాయతీ అధికారి...!

**- సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 19 ఏళ్లు గడుస్తున్న ఇప్పటివరకు సమాచార హక్కు చట్టం తెలియని ప్రభుత్వ అధికారులు ఎందరో వారిలో ముందు వరుసలో కోనరావుపేట మండల గ్రామ పంచాయతీ అధికారి..**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 29 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీలకై గ్రామానికి చెందిన నెవూరి రత్నాకర్ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సిసిఆర్) ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్నాడు. రికార్డుల తనిఖీలలో ఒక్కరు మాత్రమే పాల్గొనాలని, వీడియోలు ఫోటోలు తీయరాధని దరఖాస్తుదారునికి మండల ప్రజా పరిషత్ అధికారి పంపడం పట్ల మిస్మయానికి గురయ్యారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం భారత రాజ్యాంగం సామాన్య పౌరునికి కల్పించినటువంటి హక్కులను కాలరాస్తూ, సమాచార హక్కు చట్టాన్ని తొక్కిపడుతున్న కొనరావుపేట మండల పంచాయతీ అధికారి అని మరి దీనిలో మర్మమేంటో అని అంటున్నారు. ప్రభుత్వ పాలనలో రికార్డులలో ఉన్న సమాచారాన్ని ప్రజలకు పౌరులు కావాలని చూపించమని అడిగినప్పుడు చూపించడం లేదు అంటే మరి ఏం తప్పు చేశారో వారికే తెలియాలనీ అన్నారు.



తనిఖీకి కెమేరా, వీడియో, నిపుణుల సాయం తీసుకోవచ్చు... కీలక తీర్పులు

- రికార్డుల తనిఖీ సందర్భంగా .... దరఖాస్తుదారు కెమేరాలు, వీడియో ఫిల్ములు వినియోగించవచ్చని సంజయ్‌సింగ్ వెర్సస్ ఢిల్లీ పి.డబ్ల్యు.డి. అప్పీలు (సంఖ్య : సీఐసీ/డబ్ల్యుబీ/ఏ/2006/00144 తేది : 3-8-2006)లో కేంద్ర సమాచార చీఫ్ కమిషనర్ వజహత్ హబీబుల్లా తీర్పు ఇచ్చారు.
- దరఖాస్తుదారు కావాలనుకుంటే రికార్డులను ఫోటోలు, వీడియో తీసుకోవచ్చు, కేంద్ర సమాచార కమిషన్ తీర్పు సంఖ్య : సీఐసీ/ఏటీ/సి/2006/00069 తేది : 31-1-2007
- రికార్డుల్లోని సమాచారాన్ని అర్థం చేసుకునేందుకు నిపుణుల సాయం తీసుకోవచ్చు, కేంద్ర సమాచార కమిషన్ తీర్పు సంఖ్య : సిఐసి/ఎస్‌జి/ఎ/2009/000601/3306
- తనిఖీ తర్వాత దరఖాస్తుదారు రికార్డుల్లోని పత్రాల నకళ్లు కావాలంటే ... ప్రజా సమాచార అధికారి నిర్దేశిత రుసుం తీసుకుని దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని తప్పక ఇవ్వాల్సిందే. కేంద్ర సమాచార కమిషన్ తీర్పు సంఖ్య : సిఐసి/ఎస్‌జి/ఎ/2011/001733/13970
- దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు రికార్డుల తనిఖీని ఉచితంగా చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ అప్పీలు (సంఖ్య : 2028/ఐసీ-డిఆర్/2008, తేది : 4-8-2008)లో తీర్పు ఇచ్చింది.



**సమాచార హక్కు చట్టం తెలియకనా? లేక అతి తెలివి ప్రదర్శిస్తున్నారా?**

రికార్డు తనిఖీలలో ఒకరు మాత్రమే పాల్గొనాలి, ఫోటోలు వీడియోలు తీయరాదని దరఖాస్తులు పేర్కొన్న మండల అధికారిపై మండిపడ్డ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు. ఇలాంటి వారికి సమాచార కమిషన్లు, వివిధ కోర్టులు ఎన్నో రకాల మొట్టికాయలు వేసి ప్రజలు అడిగిన సమాచారాన్ని ఇవ్వవలసిందిగా జడ్జిమెంట్లు ఇచ్చిన గాని ఈ విధంగా ప్రవర్తిస్తున్నారంటే ప్రభుత్వ అధికారులు ఎంతకు తెగిస్తున్నారు అర్థమవుతుందని తెలిపారు.

# ఖమ్మంలో మతోన్మాదానికి చోటు లేదు..

**- జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి..**
**- సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్**

**ఖమ్మం/ తల్లాడ మార్చి 29 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లాలో రాజకీయాలు కలుషితమయ్యాయని, జిల్లాలోని ప్రజాస్వామ్యవాదులు జాగ్రత్తగా వుండాల్సిన అవసరం వుంది అని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. ఖమ్మంలో మతోన్మాదానికి చోటు లేదని తెలిపారు. జిల్లాలో కులమత తారతమ్యాలు లేకుండా జీవించే వాతావరణాన్ని కమ్యూనిస్టులు కల్పించారన్నారు. అటువంటి వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసే చర్యలకు బీజేపీ దిగుతోందన్నారు. జిల్లా ప్రజా సమస్యలపై ప్రతి సందర్భంలోనూ కమ్యూనిస్టులు, లౌకిక పార్టీలు జిల్లా జిల్లా ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేశాయని గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలు జిల్లాలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్యవాదులపై వుంది అని తెలిపారు. మతోన్మాద శక్తులకు జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. తాగునీటి ఎద్దడి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడారు. జిల్లాలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. గ్రామాలు, నగరాల్లో నాలుగైదు రోజులకు ఒకసారి నీరు ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేని కారణంగానే తాగునీటి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. సాగర్ ఆయకట్టులో పొలాలు ఎండిపోతున్నాయని, ట్రాక్టర్లతో నీటి తడులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కొన్ని ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేస్తే.. మిగతా ప్రాంతాల నుంచి వ్యతిరేకత వస్తుందని హెచ్చరించారు. గత




పాలకులు ఇదే తరహా పాలన చేయడం వల్లనే ప్రజలు దానిని తిరస్కరించాలని తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు, కార్మికులు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఖమ్మం కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. తీగల బ్రిడ్జి, ఆర్సీసీ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. మున్నేరుపై రంగనాయకుల గుట్ట వద్ద మరో వంతెన నిర్మించాలని, వ్యవసాయ మార్కెట్ కు వచ్చే వాహనాలకు ఇది సౌకర్యవంతంగా ఉంటుందని సూచించారు. ఖమ్మం జిల్లాలో మతోన్మాదానికి చోటు లేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై . విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అగ్రహారం జోడి ఆంజనేయస్వామి ఆలయంలో సీల్డ్ టెండర్ ప్రకటన

**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మార్చ్ - 29 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం జోడి ఆంజనేయస్వామి ఆలయంలో జరగబోయే శ్రీ హనుమాన్ జయంతి సందర్భముగా దేవస్థానమునకు వివిధ ఏర్పాట్ల గూర్చి వివిధ పనులు చేయుటకు ఈ క్రింద చూపబడిన వాటికి సీల్డ్ టెండర్స్ కోరబడుచున్నవి. వివిధ పనుల ఏర్పాట్లు టెండర్ షెడ్యూలు ఖరీదు నగదు రూపములో సొమ్ము డిపాజిట్.

1) దేవాలయం ఆవరణ లోపల మరియు బయట ఆవరణలో తడకల పందిర్లు, క్యూ లైన్లు ఏర్పాట్లు ఖరీదు 400/- సొమ్ము డిపాజిట్ 10000/-
2 ) దేవాలయమునకు విద్యుత్ అలంకరణ, మైక్సెట్స్, జనరేటర్ ఏర్పాట్లు ఖరీదు 400/- సొమ్ము డిపాజిట్ 10000/-
3 ) జయంతి రోజున పూల అలంకరణ ఏర్పాట్లు ఖరీదు 400/- సొమ్ము డిపాజిట్ 5000/-
4 ) జయంతి రోజున అన్నదానం రోజు వంటపాత్రలు, టెంట్లు సప్లయి చేయుట గురించి ఖరీదు 400/- సొమ్ము డిపాజిట్ 5000/-
5 ) జయంతి రోజు అన్నదానం వంటలు తయారు చేయుటకు వంట మనిషి మరియు లేబర్లతో యుక్తంగా ఖరీదు 400/- సొమ్ము డిపాజిట్ 5000/ -
6 ) దేవాలయమునకు రంగులు వేయుటకు వివిధ రంగులు సప్లయి చేయుట గురించి ఖరీదు 400/- సొమ్ము డిపాజిట్ 5000/-
7 ) దేవాలయమునకు వివిధ రంగులు వేయుటకు లేబర్ ఛార్జీలు ఖరీదు 400/- సొమ్ము డిపాజిట్ 5000/-

పైన పేర్కొన్న సీల్డ్ టెండర్స్ కు ప్రతి టెండరుకు ధరావత్తు నగదు రూపములో కార్యాలయములో చెల్లించి వేయవలెను. తాత్కాలిక రశీదు పొంది టెండర్ షెడ్యూల్స్ తో పాటు బాక్సులో వేయవలెను. లోయెస్ట్ టెండర్ దారుని డిపాజిట్ తప్ప మిగితా వారి డిపాజిట్లు వాపస్ చేయబడును.ఆసక్తి గల వారు టెండర్ షెడ్యూల్ ఫారములు



కార్యాలయంలో 400/-లు చెల్లించి టెండర్ షెడ్యూల్ ఫారం తీసుకొనగలరు. ఇట్టి సీల్డ్ టెండర్లు తేది:02/4/2024 రోజున మధ్యాహ్నం1-00 గంటలకు టెండర్ బాక్సులో వేయవలెను. తదుపరి టెండర్ బాక్స్ తేది:02/04/2014 రోజున -మధ్యాహ్నం 2-00 గంటలకు టెండర్ దారుల సమక్షములో బాక్సు విప్పబడును.సీల్డ్ టెండర్ వాయిదా వేయుటకు, పెండింగులో పెట్టుటకు, రద్దు పరుచుటకు మరియు మార్పు చేయుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కి పూర్తి అధికారము కలదు.
లోయెస్ట్ టెండర్ దారుడు ఇతరులకు సబ్ లీజుకు ఇవ్వరాదు.
ఇతర విషయములకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం జోడి ఆంజనేయస్వామి ఆలయ కార్యాలయములో సంప్రదించగలరు.

## సమతా సైనిక దళ్ సభ్యుడికి బిజెపి ఎంపీ అభ్యర్థి పరామర్శ



జ్యోతి నగర్ మార్చి 29: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు కమ్మగిరి శ్రీకాంత్ ను పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ శనివారం పరామర్శించారు. మాజీ దివంగత ఎమ్మెల్యే మాలం మల్లేశం అనుచరుడు, దళిత ఉద్యమకారుడు కమ్మగిరి కేశయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ద్వారా విషయం తెలుసుకొని బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమ్మగిరి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వ మృతుడు కమ్మగిరి కేశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు జోహార్లు అర్పించారు, అనంతరం గోమాసే మాట్లాడుతూ కమ్మగిరి కేశయ్య సేవలు కొనియాడారు. దళిత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయే విషయంలో మంచి పాత్ర పోషించారని తెలిపారు, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి పట్టణ కమిటీ అధ్యక్షులు ముడిమడుగుల సురేష్, సలహాదార్లు చిదురు వసంతరావు, దుర్గం లింగయ్య సభ్యులు చీమల ఆనంద్, చందనగిరి శివప్రసాద్, సానపురి శ్రీనివాస్, రామటంకి విశ్వనాథ్, జిమ్మిడి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అధైర్య పడొద్దు.. మీ అందరికీ అండగా ఉంటా

**- జనగామఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 29 :** బీఆర్ఎస్ నుంచి ఎవరూ వీడినా పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడొద్దని, నియోజకవర్గ పార్టీ ఇన్చార్ గా ఉంటూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిఅన్నారు. కడియం కావ్య బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ నుంచి తప్పుకొని తన తండ్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి కాంగ్రెస్ లో చేరనున్న నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. పార్టీ వీడి వెళ్లే వారి వెంట ఎవరూ వెళ్లొద్దని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ కు మంచి భవిష్యత్ ఉందన్నారు, స్టేషన్ ఘనాపూర్ గులాబీ పార్టీ అడ్డా అని.. ఇక్కడ బీఆర్ఎస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. ఉద్యమ పార్టీని ఎవరూ వీడొద్దని ఆయన సూచించారు. త్వరలో సమావేశం నిర్వహిస్తామని ఆయన చెప్పారుకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వారాలరమేష్, నాయకులు గొరిగే రవి, కందుకూరి ప్రభాకర్, శివరాత్రి రాజు, మహమ్మద్ గౌస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కఠిన చర్యలు

**- మంథని సీఐ వెంకటేశ్వర్లు**
**- వాహనాల బ్లాక్ ఫిల్మ్ తొలగింపు**





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 29 అక్షరం న్యూస్:** వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని మంథని సీ ఐ వెంకటేశ్వర్లు ఎస్సై సందీప్ కుమార్అన్నారు. బ్లాక్ ఫిల్మ్ కలిగి ఉన్న వాహనాలపై శనివారం మంథని సిఐ వెంకటేశ్వర్లు తనిఖీ నిర్వహించారు. రామగుండం కమిషనరేట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగిరి పీఎస్ పరిధిలోని పన్నూరు ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై సందీప్ కుమార్ తో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించి బ్లాక్ ఫిల్మ్ కలిగి ఉన్న వాహనాలకు జరిమానా విధించి బ్లాక్ ఫిల్మ్ లనీ తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ ఫిల్మ్, సైరన్ కలిగి ఉన్న వాహనాలపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## సిలువ మోసిన వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు



**ఖమ్మం/ వైరా మార్చి 29 (అక్షరంన్యూస్):** గుడ్ ఫ్రైడే సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో గల రింగ్ రోడ్ లో ఏర్పాటుచేసిన శిలువమార్గం వేడుకల్లో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిలువ మోసి ఏసుక్రీస్తు ఆనాడు చేసిన సేవలను కొనియాడారు. సిలువ మోసి అక్కడికి విచ్చేసిన ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపి, యేసు ప్రభు ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 29, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపల్ లోని శాస్త్రి నగర్ కు చెందిన శివ సాయి అనే యువకుడు గడ్డి మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు అవసరాల కోసం అప్పు చేయడం తో అప్పు ఇచ్చిన వారు డబ్బులు చెల్లించాలని ఒత్తిడీ చేసి మృతుడి కారు తీసుక వెళ్ళడం తో మనస్తాపానికి గురై ఆత్మ హత్య కు పూనుకున్నాడనీ, పోలీసులు తమ ప్రకటన లో పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన వ్యక్తి కారు తీసుకెళ్లడం తో తన పరువు పోయిందని,అందుకే తాను ఆత్మ హత్య చేసుకుంటున్నట్లు మృతుడు తన స్నేహితులకు చెప్పినట్లు శివ సాయి తండ్రి పోలీసులకు తెలిపారు. తండ్రి వలస శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రవణ్ ఒక ప్రకటన లో తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరాకదృడత్వం.

- ఎస్సై బి నరేష్



**నాగర్ కర్నూల్ జిల్లా /తెల్కపల్లి/ మార్చి 29(అక్షరం న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం,తో పాటు మనలో ఐక్యతకు దోహదపడుతుందని తెల్కపల్లి ఎస్ఐ బి నరేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలకపల్లి క్రికెట్ ప్రీమియం లీగ్ -2 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తద్వారా దేశభక్తి పెరుగుతుందని అన్నారు. క్రికెట్ ప్రీమియం లీగ్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ ప్రీమియం లీగ్ 2 నిర్వాహకులు బి లక్ష్మణ్, ఎండి హర్షద్, రాజు, ఏడు క్రికెట్ టీమ్ లకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొన్నారు.

## విశ్వమానవాలికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు

- విద్వేషాలు లేని సమాజ స్థాపనకు కృషి చేయాలి సీపీఐ జిల్లా కార్యదర్శి :ఎస్ కే సాబీర్ పాషా



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.29/ అక్షరం న్యూస్:** విశ్వమానవాళికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు ప్రపంచానికే ఆదర్శమని, అయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా కోరారు. శుభ శుక్రవారాన్ని పురస్కరించుకొని పట్టణ, పరిసర మండలాల్లోని చర్చిలను సందర్శించి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్వేషాలు లేని సమాజ స్థాపనకు క్రైస్తవ మిషనరీలు, అనేక స్వచ్ఛంద సంస్థలు కృషిచేస్తున్నాయని వీరికి ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. ప్రజలకోసం తన ప్రాణాలు అర్పించిన సందర్బంగా జరుపుకునే శుభశుక్రవారం దినాన్ని క్రైస్తవ కుటుంబాలు ఘనంగా జరుపుకోవాలని, నేలపై రోజులపాటు సమాజహితంకోసం, యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ క్రైస్తవ సోదరులు ఉపవాసాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వి పూర్ణచందర్ రావు, పరమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం యూత్ కమిటీ ఎన్నిక..

-మున్సిపాలిటీ ముస్లీం యూత్ కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ రిజ్వాన్



**ఖమ్మం/ వైరా మార్చి 29 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని హజరత్ అలీ ఇబ్నేతాలిబ్ మసీదులో శుక్రవారం ముస్లిం యూత్ కమిటీ ఎన్నికపై యువకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు ఆర్థిక సాయం, ఖబరస్తాన్ లో పెరిగిన మొక్కలను తొలగించి అభివృద్ధి చేయు విషయాలతో పాటు తదితర అంశాలను చర్చించారు. అనంతరం ముస్లిం యూత్ కమిటీ సభ్యులను అనుకున్నారు. వైరా మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడిగా షేక్. మొహమ్మద్ రిజ్వాన్, ఉపాధ్యక్షుడిగా షేక్. ఖలీల్, గౌరవ ఉపాధ్యక్షుడిగా. మహమ్మద్ రహీం ఖురేషి, కార్యదర్శిగా పఠాన్ యాకూబ్ జానీ, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలుగా షేక్ సలీం, షేక్ నయీం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో ఉన్న యూత్ సభ్యుల ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఆ వార్డులలో వారు చేయాల్సిన పనులపై దిశనిర్దేశం చేశారు. భవిష్యత్తులో యువకులందరూ ఏకతాటిపై నిలబడి ముస్లిం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ముస్లిం యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

- సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.29/ అక్షరం న్యూస్:** లోక కరుణామయుడు ఏసుక్రీస్తు మహాత్యాగానికి గుర్తుగా నిర్వహించే పండుగ గుడ్ ఫ్రైడే అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా పాత పాల్వంచ రామానందతీర్థ కాలనీ లోని సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో కొత్వాల పాల్గొని క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. చర్చి పాస్టర్ అనిల్ బాబును కొత్వాల శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ శాంతికి, సామరస్యానికి చిహ్నం అయిన జీసస్ బలిదానా దినాన్ని యావత్ ప్రపంచం గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారన్నారు. ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుర్రం వెంకటేశ్వర్లు (జీవి), తంబళ్ళ వెంకట నారాయణ, గడదేసి ప్రభాకర్, వాసుమల్ల సోమయ్య, గుర్రం జానయ్య, కాంగ్రెస్ పార్టీ ఎల్డిఎం కన్వీనర్ బద్ది కిషోర్, నాయకులు కాపా శ్రీను, వజ్జల రాము, గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసు త్యాగానికి ప్రతికగా నిలిచిన రోజు గుడ్ ఫ్రైడే

- సిలువలో పలికిన ఏడు మాటలు దానం, శాంతి, ప్రేమ, కరుణ యేసు చూపిన మార్గం
- రుద్రంపూర్ పేతురు దేవాలయంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.29/ అక్షరం న్యూస్:** రుద్రంపూర్ పేతురు దేవాలయంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా సిఎస్ఐ సంఘ కాపరి ఫాస్ట్ రేట్ చైర్మన్ ఏసుబాబు సెక్రటరీ రవి రత్నరాజు ట్రెజరర్ మేరీ కుప్ప స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా 12 గంటల నుండి మూడు గంటల సమయం వరకు యేసు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానించడం జరిగింది. పలువురు ప్రత్యేక గీతాలు ఏసుప్రభును స్మరిస్తూ పాటలు పాడడం జరిగింది. మొదటి మాటగా తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించు లూకా 23:34 బైబిల్ ప్రకారము వాక్యం ధ్యానం ఫాస్ట్ రేట్ చైర్మన్ ఏసుబాబు అందించడం జరిగింది. తదుపరి రెండవ మాటగా మార్తా ఏసుబాబు అమ్మగారు నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువు.లూకా 23:43 వాక్యం ద్వారా అందించడం జరిగింది. మూడవ మాటగా అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి యిదిగో నీ తల్లి అని చెప్పెను.యోహాను 19:26,27 ఈ వాక్యాన్ని ఫాస్ట్ రేట్ చైర్మన్ ఏసుబాబు వివరించడం జరిగింది . తదుపరి నాల్గవ మాటగా ఏలీ, ఏలీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేకవేసెను. నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివి మత్తయి 27:46 వాక్యం ద్వారా మార్త ఏసుబాబు తల్లిగారు వివరించడం జరిగింది . ఐదవ మాటగా ఫాస్ట్ రేట్ చైర్మన్ ఎస్ బాబు లేఖనము నెరవేరునట్లు నేను దప్పిగొను చున్నానెను.యోహాను 19:28 అను వాక్యాన్ని ధ్యానించడం జరిగింది . ఆరవ మాటగా మార్త ఏసుబాబు తల్లి గారు యేసు ఆ చిరక పుచ్చుకొని సమాప్తమైనది..యోహాను 19:30 వాక్యాన్ని అందించడం జరిగింది ఏడవ మాటగా ఫాస్ట్ రేట్ చైర్మన్ ఏసుబాబు తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించు కొనుచున్నానెను. (లూకా 23:46) అని వాక్యాన్ని వివరించడం జరిగింది. సరిగ్గా మూడు గంటల సమయంలో ఏసుప్రభును సిలువలో వేలాడదీసే సమయం వారి వయస్సు ధ్యానిస్తూ 33 గంటలు మ్రోగించిన ఆనంద్. తదుపరి చివర ప్రార్థన సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్ రాజ్ ప్రార్థనతో గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.

# తల్లాడలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు..





- హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి



**ఖమ్మం/తల్లాడ మార్చి 29 ( అక్షరంన్యూస్):** తల్లాడ లూర్ధుమాత పుణ్యక్షేత్ర దేవాలయంలో రెవ.రెండ్ ఫాదర్ అజయ్ జోసెఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకొని తల్లాడ విచారణలో ఉన్నటువంటి ఎనిమిది గ్రామాలు సంఘస్తులందరూ భక్తిశ్రద్ధలతో పవిత్ర సిలువమార్గంలో ఆ ప్రభువు వారి పలికినటువంటి ఏడు మాటలు ధ్యానించుకుంటూ క్రైస్తవులందరును క్రీస్తు జ్యోతి కాలేజీ నుండి తల్లాడ విచారణ దేవాలయం వరకు సిలువ ప్రదక్షిణలు చేశారు. తొలుత సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అంబేద్కర్ నగర్ గ్రామంలో గుట్టపై శిలవమార్గం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తల్లాడ పట్టణంలో యేసుక్రీస్తు మోసిన సిలువను అనుసరిస్తూ ఆమె కూడా శిలువ మోశారు. విచారణ గురువులు.ఫాదర్ అజయ్ జోసెఫ్ ఈ లోక పాప పరిహారంనకై దేవుని ప్రణాళిక దానికి నెరవేర్చటానికి ఏసుక్రీస్తు ప్రాణాలు అర్పించాడు అని ఫాదర్ తెలియపరిచి ఉన్నారు.విచారణ గురువులు, సహాయ గురువులు సిస్టర్స్ సంఘ పెద్దలు సంఘస్తులు దీక్ష సహోదరి సహోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, దూండేటి వీరారెడ్డి, వడ్డే రామారావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు రామ లక్ష్మణరావు, లచ్చిరెడ్డి, తాళ్ల జోసెఫ్, మారెళ్ళ మల్లికార్జునరావు, మస్కట్ల బాబురావు, పొట్టేటి జనార్దన్ రెడ్డి, గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, లచ్చిరెడ్డి, రాయల రాము, వేమిశెట్టి నాగన్న, పాల్గొన్నారు.

# గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ...






**ఖమ్మం/ వైరా మార్చి 29 (అక్షరంన్యూస్):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి చేతులమీదుగా గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుక్రవారం వైరాలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వైరా లయన్స్ క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపవాసాలు ఉన్న క్రైస్తవ సోదరులకు, పిల్లలకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసు క్రీస్తు మానవాళి మనుగడ కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరితో ప్రేమ, కరుణ, దయ చూపించాలనే ఉద్దేశంతో ఆయన అనేక బాధలను అనుభవించాడని, క్రైస్తవ సోదరులు కూడా 40 రోజులు పాటు ఉపవాసాలు ఉండి కార్యక్రమాలు చేయటం త్యాగానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, రీజినల్ చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకర్ రావు, గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు కొరకుప్పుల దివ్య, లగడపాటి లక్ష్మీరాజ్యం, గంగవరపు కిషన్, డాక్టర్ రవిచంద్ర, ఉయ్యూరు రామకృష్ణ, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం నిరుపేద కుటుంబాలకు సరుకులు పంపిణీ..





**ఖమ్మం/ వైరా మార్చి 29 (అక్షరంన్యూస్):** రంజాన్ మాసం పురస్కరించుకొని బ్రాహ్మణపల్లి నివాసి షేక్. ఇబ్రహీం ఆర్థికంగా వెనుకబడిన పేద ముస్లిం కుటుంబానికి చెందిన దివ్యాంగునకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడమైనదని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. లయన్ సంక శ్రీనివాసరావు, సరస్వతి పెళ్లిరోజును పురస్కరించుకొని హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు కట్ల సురేష్, తాడికొండ రాము, రాయపూడి నారాయణ సంక శ్రీనివాసరావు సరస్వతి ,వెలిశెట్టి రవి, మెహబూబీ సాయి, జున్ను, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు, ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు

**పెద్దపల్లి టౌన్ మార్చి 29 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎంబీ గార్డెన్స్ లో రేగుంట అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ పాల్గొని ముస్లిం సహోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పవిత్ర మాసంగా జరుపుకునే రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని వారందరికీ ఆ అల్లా సుఖ సంతోషాలను ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, మైనార్టీ సోదరులు, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

